జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | ఆదివారం 15 నవంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :292 | పేజీలు : 12 | వెల : 3/-

PRGI No. APTEL/26/A0119,



సంవత్సరం: శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం: ఆశ్వయుజ మాసం ఋతువు: శరద్ ఋతువు ఆయనం: దక్షిణాయణం విశేషం: అమావాస్య, దీపావళి, నరక చతుర్దశి, లక్ష్మీ పూజాసూర్యోదయం: 6.03 సూర్యాస్తమయం: 5.19 చంద్రోదయం: 5.49 చంద్రాస్తమయం: 4.46 తిథి: బహుళ చతుర్దశి ఉ. 10.26 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: స్వాతి పూర్తిగా ఉంది యోగం: ఆయుష్మాన్ సా. 3.44 వరకు, తదుపరి సౌభాగ్యం కరణం: శకుని ఉ. 10.26 వరకు, తదుపరి చతుష్పాదం రా. 10.43 వరకు, తదుపరి నాగం

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



ఢిల్లీలో కాలుష్యం 400 దాటింది

- మోదీ నినాదంపై కాంగ్రెస్ సెటైర్లు!
- 'అబ్ కీ బార్ 400 పార్' ఇప్పుడు ఏక్యూఐ విషయంలో నిజమైంది
- ప్రధాని నినాదాన్ని ఉటంకిస్తూ జైరాం రమేశ్ వ్యంగ్యాస్త్రాలు
- ఢిల్లీ గాలిలో పెరుగుతున్న విషతుల్య కణాలు
- పిల్లలు, వృద్ధుల్లో శ్వాసకోశ సమస్యలపై ఆందోళన




అయ్యప్ప భక్తులకు భారీ ఊరట

- కేవలం 30 రోజుల్లో శబరిమల రోడ్డుకు కొత్త రూపు
- శబరిమల వెళ్లే చలక్కాయం-పంబ రహదారి నిర్మాణం పూర్తి
- రూ. 15 కోట్ల వ్యయంతో 12 మీటర్ల వెడల్పుగా విస్తరణ
- 9 నెలల ప్రాజెక్టును 30 రోజుల్లోనే పూర్తి చేసిన పీడబ్ల్యూడీ

గ్రామస్థాయి ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దు!

- పల్లెల్లోనూ కూటమి జెండా ఎగరాలి..
- నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం
- ఈవీఎం, బ్యాలెట్, పోస్టల్..
- ఏ విధానమైనా కూటమిదే హవా
- గతంతో పోలిస్తే 25 శాతం పెరిగిన ఓటు బ్యాంకు..
- 30 ఏళ్ల భవిష్యత్తు కోసం నాయకత్వ నిర్మాణం



అమరావతి

గ్రామస్థాయి ఎన్నికలను ఏమాత్రం తేలిగ్గా తీసుకోవద్దని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ ముఖ్యనేతలకు స్పష్టం చేశారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు, పరిషత్ ఎన్నికల్లో కూటమికి లభించిన విజయంతోనే సరిపెట్టుకోకుండా గ్రామ పంచాయతీల్లోనూ అదే ప్రభంజనాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. పార్టీ ముఖ్యనేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన స్థానిక ఎన్నికల ఫలితాలు, భవిష్యత్తు కార్యాచరణ, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చించారు. ఈవీఎంలు, బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్లు.. ఏ విధానంలో ఎన్నికలు జరిగినా ప్రజల మద్దతు కూటమికే ఉందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి మంచి విజయాన్ని అందించారని - మిగతా3లో



తొలిరోజు మందకొడిగా నామినేషన్లు

- కొన్ని చోట్లే అభ్యర్థుల సందడి!
- నాలుగు నగరపాలక సంస్థలు సహా 23 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం
- నరసరావుపేటలో పోలీసు భద్రత మధ్య నామినేషన్లు
- మంగళగిరి--తాడేపల్లిలో తొలి రోజే 25 నామపత్రాలు
- తణుకులో కూటమి నుంచి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో గతంలో వివిధ కారణాలతో ఎన్నికలు, పోలింగ్ జరగకుండా నిలిచిపోయిన 23 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. శ్రీకాకుళం, కాకినాడ, మంగళగిరి--తాడేపల్లి, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థలతో పాటు 19 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో నామినేషన్ల స్వీకరణ మొదలైంది. అయితే తొలిరోజు చాలా ప్రాంతాల్లో అభ్యర్థుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదు. ప్రధాన పార్టీల అభ్యర్థులు కొన్నిచోట్ల మాత్రమే నామినేషన్లు దాఖలు - మిగతా3లో

ఎన్సీపీ వర్గాల విలీనానికి తెర



- ఎన్డీయేలో చేరికపై ఊహాగానాలకు ఎంపీ స్పష్టత
- అజిత్ పవార్ ఉన్నప్పుడే విలీనంపై చర్చలు జరిగాయని వెల్లడి
- ఆయన మరణం తర్వాత ఎటువంటి సంప్రదింపులూ జరగలేదని స్పష్టం



ఇజ్రాయెల్ అమ్ములపాదిలో 'సూపర్ ఐస్'

- భారీ వార్‌హెడ్‌తో కొత్త క్రూయిజ్ మిస్సైల్!
- రాఫెల్ సంస్థ ఆవిష్కరణ.. 453 కిలోల పేలుడు సామర్థ్యం
- జీపీఎస్ సిగ్నల్స్‌తో సంబంధం లేకుండా లక్ష్య ఛేదన
- విమానాలు, నౌకలు, భూతల వేదికల నుంచి ప్రయోగించేలా రూపకల్పన

ఏఈఐ ర్యాంకింగ్స్‌పై క్రెడిట్ వార్



- చంద్రబాబు మరోసారి ఘనతను తన ఖాతాలో వేసుకుంటున్నారు:
- ఏపీకి మూడో ర్యాంకు రావడం తమ ప్రభుత్వ హయాంలో సాధించిన పురోగతే
- 2021లో పదో స్థానం.. 2024 నాటికి మూడో స్థానానికి చేరుకున్న రాష్ట్రం
- ఆరోగ్యం, సామాజిక భద్రత, న్యాయ వనరుల సూచీల్లోనూ మెరుగైన ర్యాంకులు
- ఆధారాలతో సహా సోషల్ మీడియాలో వివరాలు వెల్లడించిన మాజీ సీఎం



అయోధ్య-జనక్‌పూర్ మధ్య వారాంతపు రైలు

- రైల్వే శాఖ ఆమోదం!
- సీతమ్మ జన్మస్థలం నుంచి శ్రీరాముడి జన్మస్థలానికి రైలు అనుసంధానం
- 604 కిలోమీటర్ల ప్రయాణం.. వారానికి ఒకసారి సర్వీసు
- శనివారం జనక్‌పూర్ నుంచి.. సోమవారం అయోధ్య నుంచి తిరుగు ప్రయాణం

ఉత్తరాంధ్రకు మరోసారి తుపాను ముప్పు!

బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం..



- 18, 19 తేదీల్లో భారీ వర్ష సూచన
- 16న తుపానుగా మారే అవకాశం..
- తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు
- మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి..
- సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరిక

విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతానికి మరోసారి తుపాను ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతూ వాయుగుండంగా, అనంతరం తుపానుగా మారే అవకాశాలున్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనా వేస్తోంది. ఈ నెల 16వ తేదీ నాటికి తుపానుగా మారే అవకాశం ఉండటంతో ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో అప్రమత్తత అవసరమని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. దీని - మిగతా3లో



భారత్‌కు అదనపు ప్రయోజనం ఉండాలి

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశకు.. త్వరలోనే ఖరారు
- సుంకాలతో సహా చాలా సమస్యలు పరిష్కారం
- మిగిలిన అంశాలపై ఇరు దేశాల మధ్య చర్చలు
- భారత్‌కు అదనపు ప్రయోజనం కలిగించే ఒప్పందమే లక్ష్యం
- చైనా సరిహద్దు పరిస్థితులపైనా విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు








విద్యార్థులతో ఉత్సాహంగా ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు

హోళగుంద, నవంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్ మండల కేంద్రంలో శ్రీ బాపూజీ ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సి. లక్ష్మన్న మాట్లాడుతూ.. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా లక్ష్మన్న మాట్లాడుతూ.. 1889 నవంబర్ 14న అలహాబాద్‌లో మోతీలాల్ నెహ్రూ, స్వరూపరాణి దంపతులకు జవహర్‌లాల్ నెహ్రూ జన్మించారని గుర్తుచేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీతో కలిసి కీలక పాత్ర పోషించారని, స్వాతంత్ర్యం అనంతరం దేశ తొలి ప్రధానమంత్రిగా సుమారు 17 సంవత్సరాల పాటు విశేష సేవలందించారని వివరించారు. చిన్నారులంటే నెహ్రూజీకి ఎంతో ఇష్టమని, అందుకే ఆయన జన్మదినాన్ని బాలల





దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అని పేర్కొంటూ విద్యార్థులందరూ క్రమశిక్షణ, పట్టుదల, మంచి విద్యతో ఉన్నత స్థానాలకు ఎదిగి దేశాభివృద్ధికి సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండెంట్ సి. లక్ష్మన్న, ప్రధానోపాధ్యాయురాలు చంద్రావతి, ఉపాధ్యాయులు అనీషా, హబీబా, నస్రీన్, సౌజన్య, ఫాతిమా, సౌభాగ్య, పార్వతి, సానియాతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నావిజయం వెనుక ప్రజలున్నారు!..





కూటమి నేతలున్నారు!..
ఘనవిజయాన్ని అందించారు!..
తాజా జడ్పీ.టి.సి,పాయం వెంకయ్య!..

వరరామచంద్రాపురం, నవంబర్ (ప్రజాజ్యోతి ప్రతినిధి) నా విజయం ముందు, నావిజయం వెనుక ఉండి నన్ను విజయతీరాలకు చేర్చిన నా మండల ప్రజలకు, ఏజెన్సీ ప్రాంతంలోని, విలీన మండలాల్లో ఉన్న స్నేహితులు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, పేరు పేరున, ధన్యవాదాలు, తెలుపుతున్నానని, మాజీ ఏం.పి.పి,తాజా జడ్పీ.టి.సి,సబ్యులు పాయం వెంకయ్య, ధన్యవాదాలు తెలిపారు. శనివారం రేఖ పల్లిలో ప్రజాజ్యోతి, ప్రతినిధితో కొద్దిసేపు ముచ్చటించారు. భారతీయ జనతా పార్టీపట్ల (బి.జె.పి) అంకిత భావంతో పని చేస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గిరిజన గిరిజనేతర ప్రజలకు అండగానిలుస్తూ చేతనైన సహాయ సహకారాలు అందిస్తూ, గ్రామాల్లో భారతీయ జనతా పార్టీని, బలోపేతం చేసేందుకు ఆహోర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రనాయకులు దృష్టిని, ఆకర్షించారు. పాయం వెంకయ్య, ఎన్నో అవమానాలు, ఎన్నో ఇబ్బందులు కష్టాలను సైతం లెక్క చేయకుండా భారతీయ జనతాపార్టీని, ముందుకు నడిపించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగా జైశ్రీరామ్, అంటూ మాట్లాడుతూ! కొన్ని క్లిష్టమైన, కఠినమైన సందర్భాలను ఎదుర్కొన్నానని, అయినా వెనకడుగు వేయలేదు. జెండాని వదలలేదు. ఈ దేశానికి సరైన నాయకుడు భారత ప్రధాని నరేంద్ర మోదీ, నేనని విశ్వషించానని చెప్పారు. కూటమినాయకులను ఏకం చేయడంలో ప్రధాన భూమిక పోషించానని సూచించారు. రాష్ట్రా భివృద్ధిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ అభివృద్ధి చేస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విజన్ అద్భుతంగా ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోదీ,కీలకంగా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని అన్నీరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజాజ్యోతి ప్రతినిధితో కొన్ని ముఖ్యమైన విషయాలు ఇలా షేర్ చేసుకొన్నారు.

1):ప్రశ్న: ఏజెన్సీ ప్రాంతంలో గులాభి పరిమళాలు వెల్లివిరిసింది.నిజమేనా? మీ విజయరహస్యం ఏంటీ?

జవాబు: ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు భారతీయజనతా పార్టీవైపు ఉన్నారని నిర్ధారణం చేశారు.మీరు చూశారు. ఇందులో కన్ఫ్యూజన్ ఏముంది.రహస్యం ఏముంది. ప్రజలు, ప్రధాని నరేంద్ర మోడీ, వైపు ఆకర్షితులవుతున్నారు. అదే విజయ రహస్యం.

2):ప్రశ్న: ప్రస్తుత రాజకీయాల్లో కుట్రదారులు ఎక్కువైనారు. భారతీయ జనతా పార్టీ,అంతంత మాత్రంగానే ఉంది.కూనవరం జడ్పీ.టి.సి,గా ఏలాగెలిచారు?

జవాబు: నిజాయితీ నన్ను గెలించింది.కూటమిసహాకారం అద్భుతంగా ఉంది. తటస్థ ఓటింగ్ అద్భుతంగా పని చేసింది. సుమారు4000 వేలఓట్లు మెజారిటీ రావాలి, ఎక్కడో మిస్సైయ్యం. 458 ఓట్లుతో గెలిచిబోణి కొట్టాం.

3) ప్రశ్న: ఈ అద్భుత విజయానికి ముఖ్య కారణం ఏంటి?

జవాబు: నిజం చెప్పాలంటే ప్రజలే కూటమి నాయకులు అద్భుత ప్రతిభ, తటస్థ ఓటింగ్ కూడా బాగాకలిసి వచ్చింది. ప్రజలు పాయం వెంకయ్య, అనేవ్యక్తిని నమ్మారు. కూటమినేతలు మనస్పర్థలు పక్కన పెట్టి మనస్ఫూర్తిగా పని చేసి చరిత్ర సృష్టించారు. ఇదే విజయానికి కారణం.

4) ప్రశ్న: ప్రస్తుతంమీముందు అన్నీ సవాళ్లే? పార్టీ నిర్మాణం, విలీన మండలాల్లో గులాబీ దళానికి, అండాదండ, దీన్ని ఏలా భావిస్తారు.?

జవాబు:సవాల్ అంటేనే పాయం వెంకయ్య, కష్టాలునాకు కొత్తకాదు. గులాబీ దళానికి కనిపించే కార్యకర్తల కంటే, బి.జె.పి, పార్టీకి, పని చేసేందుకు కనిపించని సైనికులు ఎక్కువే. దైవం ఎక్కడ ఉంటే కార్యకర్తలుఅక్కడే ఉంటారు. అదేభారతీయ జనతాపార్టీ మ్యాజిక్.

5)ప్రశ్న: కుట్రలు చేధించావ్? అర్జునుడిలా నిలబడ్డావ్? ఏలా సాధ్యం?

జవాబు: ప్రజలునావైపు ఉన్నారు. కూటమినేతలు నాతో అడుగులో అడుగేచి నడిచారు. ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలు గమనిస్తూ వచ్చారు. కొద్దో గొప్పో ఉన్న కుట్రదారులను ఓడించి ప్రజలు నా వైపు నిలబడ్డారు. నన్ననమ్మి గెలిపించారు. ఐదేళ్లు వారికోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తా కష్టం ఎక్కడుంటే అక్కడ నేనుంటా. పని చేసి తనదైన ముద్ర వేస్తానని ,ప్రజలపక్షాన నిలబడి ఉంటాను. అందులో సందేహంలేదని వివరించారు.

6)ప్రశ్న: సీటురావడం ఏలా సాధ్యమైంది? శత్రు సైన్యాన్ని ఏలా ఎదుర్కొని పోరాడావు?

జవాబు: పొత్తుల్లో భాగంగా సీటు ఇచ్చారు.సైన్యంలో ఒకడిగా, చేతులు జోడించి ఓట్లు అడిగాను, శత్రు సైన్యాన్ని ఎదుర్కోవడం నాకు కొత్త కాదు. శత్రువులతో సఖ్యత చేసా గెలుపు దిశగా అడుగులు వేసా. ప్రజలే నాకు దేవుళ్ళు .భేదాభిప్రాయాలు లేకుండా పని చేస్తా. కూటమి నేతలతో కలిసిపోతా.ప్రజా సంక్షేమంకోసం నిరంతరంకృషి చేస్తా.

7)ప్రశ్న: గెలిసావు సంతోషం నీముందు ఎన్నో సమస్యలు? పోలవరం నిర్వాసితులకు న్యాయం. సమస్యల పరిస్కారం కోసం అహర్నిశలు కష్టపడాలి, ఏం చేద్దామనుకుంటున్నావ్?

జవాబు: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, అంటే అధికారంలో ఉన్నాం సమస్యల పరిస్కారం కోసం ఎప్పటికప్పుడు రాష్ట్రనాయకులతో, విషయం చెప్పి సమస్యలు పరిస్కారం దిశగా అడుగులు వేస్తాం. అంతరకర్మ సిద్ధితో పని చేస్తాం. భారతీయజనతా పార్టీని, అగ్రగామి గాని లిపే ప్రయత్నంచేస్తాం. ఊహాకు అందనివిధంగా పార్టీ నిర్మాణంలో వ్యవహరిస్తాం.

8)ప్రశ్న: కుట్రలు చేధించావ్, కుతంత్రాలు పసిగట్టావ్, అందరూనీకు సన్నిహితులేనా?

జవాబు: మీరు భలే ప్రశ్నలు వేస్తారు. మామధ్య కలహాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తావ్? భలేవాడివే! సన్ని హితులుకాదు. నాకు శత్రువు కూడా మిత్రుడుగా భావిస్తా. అందరికోసం నిలబడ్డా అన్నీవర్గాలప్రజలకు సేవచేస్తా.

9)ప్రశ్న: రాబోవు పంచాయతీ ఎన్నికల్లో పోటీలో, భారతీయ జనతాపార్టీ పోటీలో ఉంటుందా? కూటమి నిర్ణయాలు కట్టుబడి ఉంటారా?
పరిస్థితి ఏంటీ?

జవాబు: కూటమి నిర్ణయానికి కట్టుబడి ఉంటాం,పంచాయతీ ఎన్నికల్లో కూటమి అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చేస్తుంది. మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటాం. పంచాయతీ ఎన్నికల్లో ఎక్కువ పంచాయతీల్లో విజయం నమోదుచేశాం. అద్భుతమైన విజయాన్ని అందుకున్నాం. ఉమ్మడి ప్రణాళికలు సిద్ధంచేసి పంచాయతీ ఎన్నికల్లో కూటమి పార్టీకి అనూహ్యం విజయం సాధించి చరిత్ర సృష్టిస్తాం.(మళ్లీ కలుద్దాం)

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన చేసిన ఆలమూరు ఎస్సై జి. నరేష్.



ఆలమూరు, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆలమూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా ఆలమూరు, పెదపళ్ల, పినపళ్ల, సంధిపూడి, చింతలూరు, సూర్యారావుపేట గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ స్టేషన్లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఆలమూరు పోలీస్ స్టేషన్ ఎస్సై జి నరేష్ శనివారం పరిశీలించారు.ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు,పోలింగ్,కౌంటింగ్ కేంద్రాల అనుకూలత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పరిశీలన చేపట్టినట్లు ఎస్సై నరేష్ తెలియజేసారు.

నూతన వదూవరులను ఆశీర్వదించిన కాటసానిరామిరెడ్డి



బనగానపల్లె:నవంబర్=14 ప్రజాజ్యోతి బనగానపల్లె నియోజకవర్గం సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు మద్దూరు వీర శేఖర్ రెడ్డి గారి కుమార్తె వివాహ ముహూర్త కార్యక్రమానికి హాజరు అయి నూతన వధువును ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈకార్యక్రమంలో వైసీపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, కానాల గ్రామ వైఎస్సార్సీపీ నాయకురాలు పాలూరు పద్మావతి గోవర్దన్ రెడ్డి, పోచా వెంకటరామిరెడ్డి, పవన్ రెడ్డి, బాలమద్దు, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ఐఎఫ్ఎల్ ఎస్ లోన్స్ సూపర్ మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన బ్రాంచి ప్రారంభం

కోవెలకుంట్ల లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాల్వ నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం





బనగానపల్లె,నవంబర్ 14 ప్రజాజ్యోతి నంద్యాల జిల్లా కోవెలకుంట్ల పట్టణం లో నూతనంగా ఐఎఫ్ఎల్ ఎస్ లోన్స్ సూపర్ మార్కెట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ తన 162 వ బ్రాంచ్ ని ప్రారంభించారు. కోవెలకుంట్ల పట్టణంలో స్కందా కాలనీలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాల్వ నాగేశ్వరరావు ప్రారంభించారు అనంతరం కంపెనీ జోనల్ మేనేజర్ వడ్డే పెద్ద భీమన్నమాట్లాడుతూ వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలు, వ్యాపార రుణాలు గృహ రుణాలు, మార్టగేజ్ రుణాలు తదితర ఎటువంటి లోన్స్ అయినా కంపెనీ నుండి చేయవచ్చని అన్ని బ్యాంకులతో భాగస్వామ్యం కలిగి ఉందని తెలియచేశారు. ప్రారంభోత్సవంలో ఏరియా సేల్స్ మేనేజర్ మనోహర్,రిలేషన్షిప్ మేనేజర్ శ్రీను, జాతీయ బీసీ సంక్షేమ సంఘం బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షుడు ఈ వెంకటరమణ గౌడ్ మరియు కంపెనీ ప్రతినిధులు పట్టణంలోని ప్రజలు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు అని బ్రాంచి మేనేజర్ రాంబాబు తెలియచేశారు.

గ్రామస్థాయి ఎన్నికలను తేలిగ్గా తీసుకోవద్దు!

-మొదటిపేజీ తరువాయి


చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 94 మున్సిపాలిటీల్లో, 3,235 వార్డుల్లో ఎన్డీఏ అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. అదేవిధంగా 575 జడ్పీటీసీ స్థానాలు, 7,500కు పైగా ఎంపీటీసీ స్థానాల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని వివరించారు. ఈ ఫలితాలు ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ పనిచేయాలని నేతలకు సూచించారు.

25 శాతం పెరిగిన ఓటు బ్యాంకు

గత ఎన్నికలతో పోలిస్తే కూటమి ఓటు బ్యాంకు 25 శాతం పెరిగిందని చంద్రబాబు వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఉద్యోగులు సైతం ప్రభుత్వ విధానాలకు మద్దతుగా నిలిచారని పేర్కొన్నారు. వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించడం లేదని విమర్శించారు. సుమారు ఏడు జిల్లాల్లో కూటమి క్లీన్‌స్వీప్ చేసిందని, అనకాపల్లి, మార్కాపురం జిల్లాల్లో పూర్తి స్థాయి విజయాలు సాధించడం ప్రత్యేకమని వివరించారు.

30 ఏళ్ల భవిష్యత్తుకు నాయకత్వం తయారు చేయాలి

గ్రామస్థాయి ఎన్నికలను కేవలం గెలుపోటముల అంశంగా చూడకూడదని చంద్రబాబు సూచించారు. భవిష్యత్తులో పార్టీకి ఉపయోగపడే నాయకత్వాన్ని తయారు చేసుకోవడానికి ఇవి మంచి అవకాశాలని పేర్కొన్నారు. ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్నవారు, విద్యావంతులు, యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రాబోయే 30 ఏళ్లపాటు పార్టీకి



ఉపయోగపడేలా గ్రామస్థాయి నుంచి బలమైన నాయకత్వాన్ని నిర్మించుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

కేంద్రం నుంచి గ్రామం వరకు కూటమి పాలన

కేంద్రం, రాష్ట్రం, మున్సిపాలిటీలు, జిల్లా పరిషత్‌లలో ఇప్పటికే ఎన్డీఏ కూటమి అధికారంలో ఉందని చంద్రబాబు గుర్తు చేశారు. గ్రామ పంచాయతీల్లోనూ కూటమి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధిస్తే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తే వారి ఆదరణ ఎప్పటికీ కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు. అధికారాన్ని ప్రజలకు మంచి చేయడానికి, వారికి మరింత చేరువ కావడానికి మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు.

గొడవలకు దూరంగా ఉండాలి

ఎన్నికల సమయంలో ఎవరూ గొడవలకు దిగవద్దని చంద్రబాబు పార్టీ నేతలు, కార్యకర్తలను గట్టిగా హెచ్చరించారు. కొందరు హింసను నమ్ముకుంటారని, కానీ కూటమి ప్రజాస్వామ్య పద్ధతులనే విశ్వసిస్తుందని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడవద్దని, పార్టీకి చెడ్డపేరు తీసుకురావద్దని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రజల మద్దతుతోనే విజయం సాధించాలని సూచించారు.

గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజల్లోనే ఉండాలి

ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని చంద్రబాబు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని ఆదేశించారు.

మరో 23 పట్టణ స్థానిక సంస్థలపై దృష్టి

రాబోయే రోజుల్లో జరగనున్న మరో 23 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు విజయభేరి మోగించాలని చంద్రబాబు నేతలకు సూచించారు. ఇప్పటికే సాధించిన విజయాలతో సంతృప్తి చెందకుండా మరింత సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పార్టీ సంస్థాగత బలాన్ని పెంచుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మొత్తంగా స్థానిక ఎన్నికల విజయాలను భవిష్యత్తు రాజకీయ బలానికి పునాదిగా మార్చుకోవాలని చంద్రబాబు భావిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నేతలకు దిశానిర్దేశం చేశారు.

ఉత్తరాంధ్రకు మరోసారి తుపాను ముప్పు!

-మొదటిపేజీ తరువాయి

ప్రభావంతో 18, 19 తేదీల్లో ఉత్తరాంధ్రతో పాటు కోస్తాంధ్రలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే వరుస తుపాన్ల ప్రభావంతో నష్టపోయిన తీర ప్రాంత ప్రజల్లో తాజా వాతావరణ పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

అల్పపీడనం నుంచి తుపానుగా..

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయువ్య దిశగా కదులుతూ మరింత బలపడనుంది. నవంబర్ 15 నాటికి తీవ్ర అల్పపీడనంగా, ఆ తర్వాత వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. నవంబర్ 16 సాయంత్రానికి మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడే అవకాశముందని తాజా వాతావరణ నివేదికలు సూచిస్తున్నాయి. అయితే తుపాను తీవ్రత, తదుపరి కదలికలు, తీరం దాటే ప్రాంతంపై వాతావరణ నమూనాల్లో ఇంకా భిన్నమైన అంచనాలున్నాయి. కాబట్టి తుపాను తీరం దాటే ప్రాంతాన్ని ఇప్పుడే నిర్ధారించలేమని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

18, 19 తేదీల్లో భారీ వర్షాలు

తుపాను ప్రభావంతో ఈ నెల 18 నుంచి కోస్తాంధ్రలో వర్షాలు పెరిగే అవకాశముంది. ఉత్తర కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ముఖ్యంగా 19వ తేదీన వర్ష తీవ్రత ఎక్కువగా ఉండవచ్చని అంచనా వేస్తోంది. సముద్రం నుంచి తేమతో కూడిన గాలులు రావడం, తుపాను కదలికల కారణంగా తీర ప్రాంతాల్లో వర్షాలు విస్తరించే అవకాశం ఉంది.

ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన ప్రాంతాల్లో భారీ వర్షాలు, కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాలు, నదులు, వాగుల పరిసరాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

తీర ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు

ఈ నెల 16 నుంచి సముద్ర తీర ప్రాంతాల్లో గాలుల వేగం పెరిగే అవకాశం ఉంది. బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో, అప్పుడప్పుడు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. సముద్రం



అల్లకల్లోలంగా మారడంతో పాటు అలల ఉద్ధృతి పెరిగే ప్రమాదం ఉంది. తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు, సముద్ర ప్రయాణాలు చేసేవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

మత్స్యకారులకు కీలక హెచ్చరిక

తుపాను ప్రభావం నేపథ్యంలో సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే తీరానికి చేరుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. నవంబర్ 15 నుంచి బంగాళాఖాతంలోని నిర్దేశిత ప్రాంతాల్లో చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. ముఖ్యంగా ఆగ్నేయ బంగాళాఖాతం, నైరుతి బంగాళాఖాతం, మధ్య బంగాళాఖాతంలో సముద్ర పరిస్థితులు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే సముద్రంలో ఉన్న బోట్లు, వాటిలోని సిబ్బంది సురక్షితంగా తీరానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించింది.

రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల సూచన నేపథ్యంలో రైతులు పంటల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. కోతకు సిద్ధంగా ఉన్న పంటలను వీలైనంత త్వరగా సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలి. ధాన్యం, ఎరువులు, విత్తనాలు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు వర్షపు నీరు నిలిచే ప్రాంతాలకు దూరంగా ఉండాలి. విద్యుత్ స్తంభాలు, చెట్లు, శిథిలావస్థలో ఉన్న భవనాల సమీపంలో ఉండకూడదు.

తుపాను గమనం, తీవ్రతపై కొనసాగుతున్న పరిశీలన

ప్రస్తుతం తుపాను దిశ, తీవ్రత, తీరం దాటే ప్రాంతంపై వాతావరణ నమూనాల్లో భిన్నమైన అంచనాలు ఉన్నాయి. ఉత్తరాంధ్ర తీరం వైపు కదిలే అవకాశాన్ని కొన్ని నమూనాలు సూచిస్తున్నప్పటికీ, మరో కొన్ని నమూనాలు భిన్నమైన మార్గాన్ని చూపుతున్నాయి. అందువల్ల తుపాను తీరం దాటే ప్రాంతం, దాని ప్రభావం ఎంత మేర ఉంటుందన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. వాతావరణ శాఖ విడుదల చేసే తాజా బులెటిన్ల ఆధారంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

మొత్తంగా.. వరుస తుపాన్ల ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఉత్తరాంధ్రకు మరో వాతావరణ ముప్పు ఎదురవుతోంది. ముఖ్యంగా ఈ నెల 18, 19 తేదీల్లో వర్ష తీవ్రత పెరిగే అవకాశముండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

నామినేషన్ల వేళ ప్రత్యేక ఎస్కార్ట్.. అభ్యర్థులకు భద్రత కల్పిస్తాం!

తిరుపతి: ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలు, పెండింగ్‌లో ఉన్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్‌చంద్ర పునేఠా తెలిపారు. నామినేషన్ల దాఖలు సమయంలో ఎవరైనా అభ్యర్థికి దాడి ముప్పు ఉందని భావిస్తే సంబంధిత జిల్లా ఎస్పీని సంప్రదించాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక పోలీసు ఎస్కార్ట్ కల్పిస్తామని స్పష్టం చేశారు.

తిరుపతి కలెక్టరేట్‌లో ఎన్నికల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై ఎస్ఈసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి 12 జిల్లాల పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఇటీవల పల్నాడు నుంచి రాయలసీమ వరకు కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల సందర్భంగా ఘర్షణలు చోటుచేసుకున్న నేపథ్యంలో సమస్యాత్మక జిల్లాలపై ప్రత్యేకంగా చర్చించారు.

12 జిల్లాల ఎస్పీలతో సమీక్ష

సమస్యాత్మకంగా గుర్తించిన 12 జిల్లాల ఎస్పీలతో ప్రత్యేకంగా మాట్లాడినట్లు పునేఠా వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల సమయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు భయాందోళనలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఎవరైనా తమకు దాడి ముప్పు ఉందని సంబంధిత ఎస్పీకి తెలియజేస్తే, పరిస్థితిని పరిశీలించి ప్రత్యేక ఎస్కార్ట్ కల్పిస్తారని చెప్పారు. పోలీసు



వ్యవస్థ రాజకీయాలకు అతీతంగా అందరినీ సమానంగా చూడాలని స్పష్టం చేశారు.

ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులు

పంచాయతీరాజ్ శాఖ ఇటీవల జారీ చేసిన జీవో ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలకు జనాభా ఆధారంగా ప్రోత్సాహక నిధులు అందనున్నాయని ఎస్ఈసీ వివరించారు.

- 5 వేల వరకు జనాభా ఉన్న గ్రామానికి రూ. 15 లక్షలు.
- 5,001 నుంచి 10 వేల వరకు జనాభా ఉన్న గ్రామానికి రూ. 25 లక్షలు.
- 10 వేల మందికి పైగా జనాభా ఉన్న గ్రామానికి రూ. 50 లక్షలు.

ఈ నిధులను గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలోని 15 నుంచి 20 శాతం గ్రామాల్లో ఏకగ్రీవ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంచనా వ్యక్తం చేశారు. అయితే ఏకగ్రీవ ఎన్నికలు బలవంతంగా జరగకూడదని, అభ్యర్థులపై ఎలాంటి ఒత్తిడి తీసుకురాకూడదని స్పష్టం చేశారు.

ఎన్నికల షెడ్యూల్‌పై స్పష్టత

ఈ నెల 19న ఎంపీపీలు, 20న జడ్పీ చైర్‌పర్సన్ల ఎన్నిక నిర్వహించనున్నట్లు పునేఠా తెలిపారు. ఆయా పదవులకు సంబంధించిన ఎన్నికల విధివిధానాలను ఇప్పటికే ప్రకటించినట్లు చెప్పారు. పదవీ ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచే వారి ఐదేళ్ల పదవీకాలం ప్రారంభమవుతుందని వెల్లడించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలంటే శాంతిభద్రతలు కీలకమని, అధికారులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇప్పటివరకు అధికార యంత్రాంగం, పోలీసు శాఖ నుంచి మంచి సహకారం అందుతోందని ఎస్ఈసీ పేర్కొన్నారు.

తొలిరోజు మందకొడిగా నామినేషన్లు..



-మొదటిపేజీ తరువాయి

చేయగా, మరికొన్ని ప్రాంతాల్లో స్వతంత్రులు, చిన్న పార్టీల అభ్యర్థులే ముందుకొచ్చారు.

నరసరావుపేటలో పోలీసు భద్రత

పల్నాడు జిల్లా నరసరావుపేటలో 48 వార్డులకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. తొలుత తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం పలువురు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు పోలీసు భద్రత మధ్య నామపత్రాలు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తన నివాసం వద్ద 15 మంది వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను పోలీసు వాహనంలో నామినేషన్ కేంద్రాలకు పంపించారు. వారు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రానికి చేరుకుని నామినేషన్లు దాఖలు చేశారు.

కొన్ని చోట్ల ఆసక్తికర పరిణామాలు

కృష్ణా జిల్లా తాడిగడప మున్సిపాలిటీలో 48 వార్డులకు ఎన్నికలు జరగనుండగా, తొలిరోజు ఐదో వార్డు నుంచి కూటమి అభ్యర్థి చనుమోలు వరలక్ష్మి నామినేషన్ వేశారు. గుడివాడలో 48 వార్డులకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను కలెక్టర్ బాలాజీ పరిశీలించారు. మంగళగిరి--తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో మాత్రం తొలిరోజే కొంత సందడి కనిపించింది. టీడీపీ నుంచి నలుగురు, వైఎస్సార్‌సీపీ నుంచి 11 మంది, స్వతంత్ర అభ్యర్థులు 10 మంది కలిపి మొత్తం 25 నామినేషన్లు దాఖలు చేశారు.

భీమవరం, తణుకులో మందకొడి

పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పురపాలక సంఘంలో తొలిరోజు ప్రధాన పార్టీల అభ్యర్థుల హడావుడి కనిపించలేదు. కాంగ్రెస్ పార్టీ తరఫున కొందరు, స్వతంత్ర అభ్యర్థులు మరికొందరు మాత్రమే నామినేషన్లు సమర్పించారు. తణుకు మున్సిపాలిటీలోనూ నామినేషన్ల ప్రక్రియ నెమ్మదిగా సాగింది. 8, 42వ వార్డుల్లో వైఎస్సార్‌సీపీ తరఫున రెండేసి నామినేషన్లు, 9, 26, 29వ వార్డుల్లో ఒక్కొక్క నామినేషన్ దాఖలయ్యాయి. 38వ వార్డులో సీపీఎం అభ్యర్థి నామపత్రం సమర్పించారు. మొత్తం 44 వార్డులున్న తణుకులో తొలిరోజు కూటమి నుంచి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా కూడా ఎవరూ నామినేషన్ వేయలేదు.

శ్రీకాళహస్తిలో 16 నామినేషన్లు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో తొలిరోజు మొత్తం 16 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో టీడీపీ నుంచి ఐదుగురు, బీజేపీ నుంచి ముగ్గురు, వైఎస్సార్‌సీపీ నుంచి ఏడుగురు నామపత్రాలు సమర్పించారు. సీపీఎం తరఫున ఛైర్మన్ అభ్యర్థిగా ఒకరు నామినేషన్ దాఖలు చేశారు.

ఎన్నికల ప్రక్రియపై ఆసక్తి

23 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఆయా ప్రాంతాల్లో రాజకీయ పార్టీల కదలికలు పెరుగుతున్నాయి. తొలిరోజు నామినేషన్లు మందకొడిగా సాగినప్పటికీ, రానున్న రోజుల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామపత్రాలు దాఖలు చేసే అవకాశం ఉంది. నామినేషన్ల చివరి తేదీ సమీపించే కొద్దీ రాజకీయ వేడి మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

ఏఈఐ ర్యాంకింగ్స్‌పై క్రెడిట్ వార్



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌కు ఏఈఐ (యాక్సెస్ (ఇన్) ఈక్వాలిటీ ఇండెక్స్) ర్యాంకింగ్స్‌లో మూడో స్థానం దక్కడంపై రాజకీయ వివాదం మొదలైంది. ఈ గుర్తింపును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకోవడంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఈ ర్యాంకింగ్స్‌లో రాష్ట్రం సాధించిన పురోగతి తమ ప్రభుత్వ హయాంలోనే నమోదైందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు, ఆధారాలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.

2021లో పదో స్థానం.. 2024లో మూడో ర్యాంకు

ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ న్యూ ఎకనామిక్ స్టడీస్ (సీఎన్ఈఎస్) రూపొందించిన యాక్సెస్ (ఇన్) ఈక్వాలిటీ ఇండెక్స్ నివేదికను జగన్ ప్రస్తావించారు. 2021లో ఏఈఐ సమగ్ర ర్యాంకింగ్స్‌లో పదో స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్.. 2024 నాటికి మూడో స్థానానికి చేరుకుందని తెలిపారు. దేశంలోని రాష్ట్రాలతో పోలిస్తే ఈ కాలంలో ఏపీ గణనీయమైన పురోగతి సాధించిందని పేర్కొన్నారు.

ఆరోగ్య సూచీలో రెండో స్థానం

ఆరోగ్య రంగంలోనూ రాష్ట్రం మెరుగైన ర్యాంకు సాధించిందని జగన్ వివరించారు. 2021 ఏఈఐ నివేదికలో ఆరోగ్య సూచీలో ఏపీకి ఎనిమిదో స్థానం లభించగా, 2024 నివేదికలో రెండో స్థానానికి చేరుకుందని తెలిపారు. ఈ మార్పు తమ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన విధానాల ఫలితమని పేర్కొన్నారు.

సామాజిక భద్రతలో అగ్రస్థానం

సామాజిక, ఆర్థిక భద్రతా సూచీలో 2021లో 11వ స్థానంలో ఉన్న ఆంధ్రప్రదేశ్.. 2024 నాటికి దేశంలోనే మొదటి స్థానానికి చేరుకుందని జగన్ వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలు, ప్రజల కొనుగోలు శక్తికి భరోసా, పరిశ్రమలు--తయారీ రంగాలకు ప్రోత్సాహం వంటి చర్యలు ఈ పురోగతికి దోహదపడ్డాయని వివరించారు.

న్యాయ వనరుల సూచీలోనూ పురోగతి

లీగల్ రిసోర్స్ సూచీలో 2021లో 15వ స్థానంలో ఉన్న రాష్ట్రం.. 2024 నాటికి రెండో స్థానానికి చేరుకుందని జగన్ పేర్కొన్నారు. కీలకమైన సామాజిక, మానవ అభివృద్ధి సూచీల్లోనూ ఏపీ మెరుగైన ఫలితాలు సాధించిందని తెలిపారు.

చంద్రబాబుపై క్రెడిట్ చోరీ ఆరోపణలు

తమ ప్రభుత్వ హయాంలో సాధించిన విజయాలను ప్రస్తుత ప్రభుత్వం తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని జగన్ విమర్శించారు. గతంలో రాష్ట్రం అభివృద్ధి చెందలేదని, ఆర్థికంగా కష్టాల్లో ఉందని ప్రచారం చేసినవారే ఇప్పుడు ఏఈఐ ర్యాంకింగ్స్‌ను తమ ఘనతగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. 2019--24 మధ్య సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇవ్వడం వల్లే రాష్ట్రం సామాజిక, ఆర్థిక రంగాల్లో ముందడుగు వేసిందని స్పష్టం చేశారు.

వేలంపాటలో సర్పంచ్ పీఠం దక్కించుకున్న అభ్యర్థి.

గుడి అభివృద్ధికి. రూ 32.5 లక్షలు.



ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ రిపోర్టర్ (రాఘవేంద్ర). దేవనకొండ మండలం పడదొడ్డి గ్రామంలో రాజకీయం ఆసక్తికరంగా మారింది. మా రెమ్మ దేవాలయం నిర్మాణం కొరకు. గ్రామ పెద్దల సమక్షంలో సర్పంచ్ పీఠంకు వేలంపాట పాడారు. ఈ వేలం పాటలో ఇదే గ్రామానికి చెందిన బోయ కాశీం. రూ 32.50 లక్షలు బా రి మొత్తానికి వేలంపాట పాడారు. కనుక పల్లి దొడ్డి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకగ్రీవం ఎన్నుకున్నట్లు జరిగింది. ఈ వేలం పాట ద్వారా వచ్చిన డబ్బును మొత్తం. మారమ్మ ఆలయ నిర్మాణం కు ఉపయోగించాలని గ్రామ ప్రజలు నిర్ణయించారు.

కొత్తపేట గ్రామం ఎంపీపీ పాఠశాలలో బాలల దినోత్సవం.



ప్రజా జ్యోతి న్యూస్ దేవనకొండ రిపోర్టర్ (రాఘవేంద్ర) దేవనకొండ మండలం కొత్తపేట గ్రామంలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో ఉపాధ్యాయులు రంజాన్ ఆధ్వర్యంలో వాళ్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులకు ఆటలు. పాటలు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే బాలలదినోత్సవాన్ని ప్రాముఖ్యతను గురించి పిల్లలకు క్లుప్తంగా ఉపాధ్యాయులు వివరించడం జరిగింది. విద్యార్థులు ఉత్సాహంతో పాఠశాలలో సందడి నెలకొంది.

ప్రజా జ్యోతితో గుమ్మ కోట సెగ్మెట్ ఎం.పీ.టీ.సీ మల్లేడి సరోజిని ముఖాముఖి.



అనంతగిరి మండలం. నవంబర్ 14. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గుమ్మ కోట సెగ్మెట్ నుంచి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన మల్లేడి సరోజిని శనివారం నాడు మండల కేంద్రమైన అనంతగిరిలో ప్రజా జ్యోతి దినపత్రికను కలిసి ముఖాముఖి సమావేశంలో మాట్లాడారు ప్రజా జీవితంలోకి వచ్చి రాజకీయాల ద్వారా ప్రజా సేవ చేయాలని దృక్పథంతో ఈ స్థానిక సంస్థ ఎన్నికలలో గుమ్మ కోట సిగ్నెట్ నుండి తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎం.పీ.టీ.సీ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందని ప్రజల ఆశీస్సులతో అండదండలతో తన భర్త సోములు సహకారంతో సమీప వైయస్సార్ పార్టీ ఎం.పీ.టీ.సీ అభ్యర్థిని పాంగి శిరీషపై 236. ఓట్లు మెజారిటీతో గెలుపొందాన్ని ప్రజా జ్యోతి దినపత్రిక ముఖాముఖి కార్యక్రమంలో తెలిపారు. రాజకీయాల్లోకి రాకముందు ఆశా వర్కర్ గా విధులు నిర్వహిస్తూ సేవ చేసేదానిని ఆమె అన్నారు ప్రభుత్వ ఉద్యోగం వదిలి రాజకీయంలోకి రావడం పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్రమైన సమస్యలతో బాధపడుతున్నారని వారి బాధలను నేరుగా గుర్తించి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడమే తన మొదటి బాధ్యత. కర్తవ్యం అని నిత్యం ప్రజల అవసరాలు తెలుసుకొని ప్రజా అభివృద్ధికి పునాది వేయాలని సంకల్పంతో ముందుకు రావడం జరిగిందని ఆమె అన్నారు. ముఖ్యంగా గుమ్మ కోట సిగ్నెట్ పరిధిలో తీవ్రమైన భూ సమస్య ఉందని ఈ సమస్య పరిష్కారానికి ప్రజల సహకారంతో ఉద్యమిస్తానని అదేవిధంగా కూటమి ప్రభుత్వం దృష్టికి ప్రజా సమస్యలు తీసుకెళ్లడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అభినందించి. ఆదరించి ఆశీర్వదించి గెలిపించిన ప్రజలకు ప్రజా జ్యోతి దినపత్రిక ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నన్ను గుర్తించి ఎంపీటీసీ టికెట్ కేటాయించిన అరకు ఇంచార్జ్ దున్ను దొరకు. మండల కమిటీ అధ్యక్షుడు సుబ్బారావుకు ఇతర కమిటీ సభ్యులకు హృదయపూర్వక నమస్కారాలు తెలిపారు.

పోషణతోనే పసిపిల్లల బంగారు భవితకు పునాది!

అంగన్‌వాడీ కార్యకర్తలకు ‘పోషణ్ భీ పఢాయీ భీ -- రౌండ్ 2’ శిక్షణ





ఎటపాక, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): చిన్నారుల సంపూర్ణ ఆరోగ్య వికాసంతో పాటు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు రెండు రోజుల పాటు నిర్వహించే ‘పోషణ్ భీ పఢాయీ భీ -- రౌండ్ 2’ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఎటపాక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో సీడీపీఓ అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు బాల్యదశ నుంచే నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఆటపాటలు, కథలు, పాటలు, వివిధ రకాల అభ్యాస కార్యక్రమాల ద్వారా పిల్లల్లో నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించడం, వయస్సుకు అనుగుణంగా శారీరక, మానసిక, సామాజిక, మేధో వికాసానికి తోడ్పడే కార్యక్రమాలను చేపట్టడంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా చిన్నారుల ఎదుగుదలలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ సమతుల్య ఆహారం, పోషకాహార లోప నివారణ, పిల్లలకు అవసరమైన పోషక విలువలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై శిక్షణ ఇచ్చారు. గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులకు అందించాల్సిన పౌష్టికాహారం, వారి ఆరోగ్య పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం పోషకాహారం పంపిణీ చేసే కేంద్రాలుగానే కాకుండా చిన్నారుల భవిష్యత్తుకు పునాదులు వేసే విద్యా కేంద్రాలుగా పనిచేయాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో సమర్థవంతంగా అమలు చేస్తూ చిన్నారులకు నాణ్యమైన సేవలు అందించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పిల్లల జీవితంలో తొలి ఆరేళ్లు అత్యంత కీలకమైనవని, ఈ దశలో అందించే సరైన పోషణ, నాణ్యమైన విద్య వారి భవిష్యత్తు అభివృద్ధికి బలమైన పునాదులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. పోషణతో పాటు విద్యకు సమాన ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్యవంతమైన, చైతన్యవంతమైన బాలల తరాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

చిల్డ్రన్స్ డే సందర్భంగా ఘనంగా ఫ్రెండ్షిప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్





నంద్యాల ఆళ్లగడ్డ, నవంబర్ 14:ప్రజాజ్యోతి స్థానిక ఆళ్లగడ్డ పట్టణంలోని కె.వి.కె ఇండోర్ స్టేడియంలో బాలల దినోత్సవం (చిల్డ్రన్స్ డే) సందర్భంగా ఫ్రెండ్షిప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌లో మొదటి, రెండవ కోర్టులకు సంబంధించి ఆరు జట్లు, మూడవ, నాలుగవ కోర్టులకు సంబంధించి ఆరు జట్లు కలిపి మొత్తం 12 జట్లు పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించాయి.

టోర్నమెంట్ విజేతలు:

మొదటి బహుమతి విజేతలు:

- అమర్ -- మహేష్
- ఓబులేష్ -- ప్రకాష్

రెండవ బహుమతి విజేతలు:

- తిరుపతి -- శ్రీను
- మౌలాలి -- మల్లికార్జున

అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా లక్ష్య స్పోర్ట్స్ అకాడమీ ప్రెసిడెంట్ ప్రజ్ఞ విద్యాసంస్థల అధినేత నరసింహారెడ్డి హుస్సేన్ భాష, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ అధ్యాపకులు డాక్టర్ సి. గంగన్న, కె.వి.కె ఇండోర్ స్టేడియం సీనియర్ ప్లేయర్ సంజీవ, హనుమాన్ హార్డ్‌వేర్ అధినేత భరత్ కుమార్‌లు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కె.వి.కె ఇండోర్ స్టేడియం కోచ్ వెంకటరమణ మాట్లాడుతూ.. ఇలాంటి ఫ్రెండ్షిప్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ల నిర్వహణ వల్ల క్రీడాకారుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందడంతో పాటు పరస్పర సహకారం, క్రీడా స్ఫూర్తి అలవడుతాయని తెలిపారు. అంతేకాకుండా క్రీడల ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. క్రీడాకారుల్లో మరింత ఉత్సాహం, ఆసక్తి పెంపొందించేందుకు ఇకపై ప్రతి నెలా కె.వి.కె ఇండోర్ స్టేడియంలో ఇలాంటి మోటివేషన్ టోర్నమెంట్లను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రీడాకారుల్లో స్నేహభావాన్ని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా చక్కటి టోర్నమెంట్ నిర్వహించిన కోచ్ వెంకటరమణను అభినందిం చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.ఈ టోర్నమెంట్ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపుతూ, స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

వందవాగిలిలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవ వేడుకలు





బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నివారణపై అవగాహన

హోళగుంద, నవంబర్ 14, ప్రజా జ్యోతి న్యూస్ – మండల పరిధిలోని వందవాగిలి గ్రామంలో ఎం వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అశ్వర్యం కార్యక్రమంలో భాగంగా నవంబర్ 14న బాలల హక్కుల వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.వి ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ సేవా నాయక్ మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలని, బాల్యవివాహాలను అరికట్టాలని, ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్యతో పాటు సమాన హక్కులు, తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలల్లో దాగి ఉన్న సృజనాత్మకత, క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు కబడ్డీ, ఖోఖో, మ్యూజికల్ చైర్, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ పోటీల నిర్వహణకు దాతలుగా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ శేషప్ప, మాజీ ఎంపీటీసీ నాగప్పలు సహకారం అందించారు కార్యక్రమం ముగింపు సందర్భంగా దాతలను శాలువాలతో ఘనంగా సత్కరించి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం వి ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ సేవా నాయక్, ఫౌండేషన్ ఆర్గనైజర్ విజయ్, రెమిడియల్ టీచర్ సుష్మ, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

గాలివీడులో ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



గాలివీడు: నవంబర్ 14 -ప్రజాజ్యోతి 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గాలివీడు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి ఎం.ఆర్.సి. నాయర్ తెలిపారు.ఈ సందర్భంగా వారం రోజులపాటు విద్యార్థులు, యువత, పాఠకులకు ఉపయోగపడేలా పలు కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వ హించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత, పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడం, విజ్ఞానాన్ని విస్తరించడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

ఎరిగేరి గ్రామ అభివృద్ధే మా లక్ష్యం!

ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు.. ప్రతి వీధికీ సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పిస్తాం!

కూటమి సర్పంచ్ అభ్యర్థి స్టేషన్ బసవరాజు సతీమణి స్టేషన్ రామలక్ష్మి హామీ



కౌతాళం నవంబర్ 14 ప్రజా జ్యోతి ఎరిగేరి గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎరిగేరి కూటమి సర్పంచ్ అభ్యర్థి స్టేషన్ బసవరాజు సతీమణి స్టేషన్ రామ లక్ష్మి పేర్కొన్నారు.మంత్రాలయం ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు, జడ్పీటీసీ ఉలిగయ్య, మండల అధ్యక్షు డు సురేష్ నాయుడు, గ్రామ పెద్దలు రామలింగ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో రూ.56 లక్షల వ్యయంతో ఇంటింటికీ కుళాయి ఏర్పాటు పనులకు భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భం గా స్టేషన్ రామలక్ష్మి మాట్లాడుతూ.. ఎరిగేరి గ్రామంలోని ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరి కీ ప్రభుత్వ పథకాల ద్వారా పెన్షన్లు, ఇంటి స్థలాలు, ఇళ్లు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మించడం, మురుగు నీటి సమస్య పరిష్కారానికి డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయ డం, ప్రజల సౌకర్యార్థం వీధిలైట్లు ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. ఎరిగేరి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ సంకల్పమని, గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని స్టేషన్ రామలక్ష్మి పేర్కొన్నారు.

పెనుమదంలో వైసీపీకి భారీ షాక్.
టీడీపీలో చేరిన 62 కుటుంబాలు

పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన మంత్రి నిమ్మల రామానాయుడు.



పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 13. పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం పెనుమదం గ్రామంలో వైసీపీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పెనుమదం గ్రామానికి చెందిన 62 కుటుంబాలు వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాలతో పాటు మంత్రి నిమ్మల రామానాయుడు పనితీరుకు ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పీతాని సత్యనారాయణ(చిన్న), జిత్తుగ దానయ్య, కడలి తాతయ్య శెట్టి, దిడ్ల వెంకన్న,. మొల్లేటి బాలమణి ప్రసాద్, తంగేటి గంగరాజు, వేంద్ర మురళి, ఉందుర్తి శ్రీను, పెద్దిరాజు, వాడపల్లి నరసన్న, పితాని నాగవల్లి, పితాని రాజేశ్వరి, పితాని గంగాధర్, మొల్లేటి కనకమాలక్ష్మి , బాలమణి ప్రసాద్ తదితరులకు మంత్రి నిమ్మల రామానాయుడు టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని శాఖల పరిధిలో మొత్తం రూ.1,245 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం ధ్వంసం, విధ్వంసానికి గురైందని, నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, వికాసం వైపు పరుగులు పెడుతోందని విమర్శించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనక్కి నెట్టిందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని అన్నారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీకి రాజకీయాల్లో కొనసాగే నైతిక అర్హత లేదని వ్యాఖ్యానించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసే విషయంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని మంత్రి ప్రస్తావించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పాలకొల్లులో టిడ్కో గృహాల నిర్మాణం 70 నుంచి 100 శాతం వరకు పూర్తయిందని, వైసీపీ ఐదేళ్ల పాలనలో కనీసం రూపాయి పని, అరబస్తా సిమెంట్ పని కూడా చేయలేదని విమర్శించారు. పేదల పేరుతో నిర్మించిన గృహాలను బ్యాంకుల్లో తాకట్టు పెట్టి, మంజూరైన రూ.5 వేల కోట్ల నిధులను పక్కదారి పట్టించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన పనులను వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్లను అప్పగించే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు.

దమయ్యపర్తి డ్రెయిన్‌కు రూ.16 కోట్లు

పాలకొల్లు పట్టణంలో దమయ్యపర్తి డ్రెయిన్ నిర్మాణ పనులను గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించామని, అప్పట్లో వాటిని అడ్డుకున్న వైసీపీ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లపాటు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై వారికి ఎంతటి చిత్తశుద్ధి ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.16 కోట్ల నిధులు వెచ్చించి డ్రెయిన్ పనులను పూర్తి చేశామని వివరించారు.పాలకొల్లులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం విషయంలోనూ వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ.12 కోట్లు తీసుకువచ్చామని, అయితే వైసీపీ పాలనలో భవనం ప్రారంభానికి నోచుకోకముందే మరమ్మతుల స్థితికి చేరిందని విమర్శించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఆసుపత్రికి నూతన భవనం నిర్మాణం కోసం మరో రూ.24 కోట్ల నిధులు తీసుకువచ్చామని తెలిపారు.వైసీపీ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు పదవులు, అధికారాన్ని అనుభవించారే తప్ప ప్రజల సమస్యలను, నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. ప్రజలకు మేలు చేసే పనులు చేపడుతున్న కూటమి ప్రభుత్వానికి, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకులకు ప్రజలు ఆశీర్వాదం అందించాలని కోరారు.పాలకొల్లు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పెనుమదంలో 62 కుటుంబాలు టీడీపీలో చేరడం కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి,, నాయకులు పాల్గొన్నారు.

బాలల భవిష్యత్తే దేశ భవిష్యత్తు..

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ఎదగాలి..

జవహర్ లాల్ నెహ్రూ గారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

కరెస్పాండంట్ సైజు థామస్, డైరెక్టర్ శింటో ఇమ్మానుయేల్



గాలివీడు నవంబర్ 14:ప్రజాజ్యోతి బాలల దినోత్సవం మరియు భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి' సందర్భంగా గాలివీడు మండలం లోని గౌతమ్, రవిచంద్ర పాఠశాలలో "బాలల దినోత్సవ వేడుకలను" ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ 'సైజు. థామస్ మరియుడైరెక్టర్ శింటో ఇమ్మానుయేల్ మరియు ఉపాధ్యాయ బృందం.. భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ.." పిల్లలే దేశానికి నిజమైన సంపదని, నేటి బాలలే రేపటి భారతదేశ భవిష్యత్తు నిర్మాణకర్తలని పేర్కొన్నారు.పిల్లలపై అపారమైన ప్రేమను చూపిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో విశేషమన్నారు.ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, మానవతా విలువలు, దేశభక్తి, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. విద్య అనేది కేవలం మార్కులు, ర్యాంకులు సాధించడానికి మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవడానికి ఉపయోగపడాలని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ లు అయినా సైజుథామస్, శింటో ఇమ్మానుయేల్ లు మాట్లాడుతూ.." విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని నిరంతరం కష్టపడాలని, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిస్తూ సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు, సురక్షితమైన బాల్యం లభించినప్పుడే సమాజం మరియు దేశం నిజమైన అభివృద్ధిని సాధిస్తాయని తెలిపారు.చివరి లో విద్యార్థులు గేయాలు ,పద్యాలు ,ప్రసంగాలు అందరినీ అలరించాయి.. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిని లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బాలలే... గురువులైన శుభవేళ!

విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధన

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

పలుచోట్ల స్వయంపాలన దినోత్సవం, ఆటల పోటీలు







ఎటపాక, నవంబర్ 14 (ప్రజాజ్యోతి): బాలలే గురువులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన అపూర్వ సందర్భం ఎటపాక మండలంలోని పలు పాఠశాలల్లో సందడి నింపింది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వివిధ పాఠశాలల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బోధనా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో స్వయంపాలన దినోత్సవం, ఆటల పోటీలు నిర్వహించారు. తోటపల్లి శ్రీ ఆదిత్య పాఠశాలలో డైరెక్టర్ కడియాల వెంకట్, ప్రిన్సిపల్ వెంకట రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తరగతి గదుల్లో పాఠ్యాంశాలను బోధించారు. ఉపాధ్యాయుల స్థానంలో నిలిచి బోధించడం ద్వారా ఎదురయ్యే సవాళ్లను, ఆ అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్, వెంకట రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులుగా ఉంటూ నూతన విషయాలను నేర్చుకున్నప్పుడే తమ వృత్తిలో మరింత రాణించగలరని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సోములగూడెంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



వరరామచంద్రాపురం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి ప్రతినిధి) ప్రభుత్వ గిరిజన సంక్షేమఆశ్రమ బాలికోన్నత పాఠశాల, సోములగూడెం నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, పాయం లక్ష్మీ, అధ్యక్షత వహించారు. ముందుగా, దేశతొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ, చిన్నారులందరు, చాచా నెహ్రూ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థినిలకు సూచించారు. నేటి చిన్నారులే దేశ భవిష్యత్తుకు పునాదని తెలిపారు.అనంతరం విద్యార్థినులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు,క్రీడా పోటీలు నిర్వహించి, చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వీర్రాజు, లక్ష్మయ్య, సురేష్, లక్ష్మయ్య ,శివ కుమార్, భద్రమ్మ,కమల, నీలవేణి,మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

కర్నూల్ జడ్పీ చైర్మన్ జిల్లా ఉపాధ్యక్షులు మంత్రాలయం నియోజకవర్గం చూడి ఉలిగయ్యకు కేటాయించాలి.... కౌతాళం టౌన్ ఎంపీటీసీ 3 లింగేష్

కౌతాళం నవంబర్ 14 ప్రజా జ్యోతి చూడి ఉల్లిగయ్య పార్టీ స్థాపించినప్పటి నుంచి సుమారు 44 సంవత్సరాల నుంచి పార్టీకి కట్టబడి ఉన్నారు దాదాపు నాలుగు దశాబ్దాలుగా పార్టీలో ఉన్న ఏ పదవులు ఆశించలేదు పార్టీలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా పార్టీని విడకుండా ఎలాంటి నష్టం వచ్చిన వెనుతిరగకుండా పార్టీని మార్చకుండా ప్రజలకై ప్రజల కోసం ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్న నాయకుడు చూడి ఉల్లిగయ్య మంత్రాలయం నియోజకవర్గ ప్రజలతో అమైత్తంగా ముందుకు సాగుతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండి ఎదుర్కునే నాయకుడు ఎల్లప్పుడూ ప్రజలకు సేవ చేసే నాయకుడు నాలుగు దశాబ్దాలుగా పార్టీలో ఉన్న ఎ పదవి లేకున్నా ముందుకు సాగుతున్న నాయకుడు చూడి ఉల్లిగయ్య అలాంటి సీనియర్ నాయకుడు చూడి ఉలిగయ్యకి జెడ్పీ చైర్మన్ ఇవ్వాలని నాలుగు మండలాలు కోరుతున్నా యి గతం లో ఆశించిన ఎమ్మెల్యే టికెట్ దక్కకపోయినా నిరంతరం ప్రజాసేవకై పోరాడుతూనే ఉన్నాడు మొన్న జరిగిన ఎన్నికలలో 22 ఎంపీటీసీలకు గాను 20 ఎంపీటీసీలను అలాగే జడ్పిటిసిని 9102 మెజారిటీతో తో కైవసం చేసుకున్నాడు తన కింద ఉన్న కార్యకర్తలని ఎంతోమంది నాయకులను చేసిన నాయకుడు అలాంటి నాయకుడికి నాలుగు దశాబ్దాలుగా గుర్తింపు లేకపోవడంతో 4 మండల కార్యకర్తలు మొగ్గు చూపుతున్నారు ఈసారి జెడ్పీ చైర్మన్ పదవి చూడి ఉలిగయ్యకి ఇవ్వాలని కౌతాళం టౌన్ ఎంపీటీసీ 3 లింగేష్ కోరారు ఈ కార్యక్రమంలో ఎరిగేరి నబి సబ్,కుంభర నాగరాజు కాకము శ్రీరామ్,మంగలి మధు,పవన్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు







విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో సందడిగా మారిన పాఠశాల

హొళగుంద, నవంబర్ 14, ప్రజా జ్యోతి న్యూస్ స్థానిక మదర్ థెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నవంబర్ 14న బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఎంతో ప్రేమ, ఆప్యాయత ఉండేదని, అందుకే ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు.అనంతరం విద్యార్థులకు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వీరేష్ మాట్లాడుతూ.. బాలలే దేశ భవిష్యత్తు అని, విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. పిల్లలంటే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు ఎంతో ప్రేమ, ఆప్యాయత ఉండేదని, అందుకే ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు.అనంతరం విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, ప్రసంగాలు, వివిధ ఆటల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. చిన్నారుల ఆటపాటలు, సందడితో పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. వీరేష్, ఉపాధ్యాయులు షహీన బేగం, కీర్తి, గాదిలింగప్ప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అడవి తల్లి బాటకు పట్టిన గ్రహణం..
రూ. 11.30 కోట్ల రహదారి పనుల్లో తీవ్ర జాప్యం

గుత్తేదారు నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం స్థానికుల ఆగ్రహం.
రెండు పంచాయతీల ప్రజాలకు తప్పని తిప్పలు.
సరైన రహదారి లేక గిరిజనులకు తప్పని డోలిమోతలు.
నిత్యావసరాలు, వైద్యం కోసం కిలోమీటర్ల కొద్దీ కాలినడకన ప్రయాణం.
రూ. 38. కోట్ల ఏకలవ్య పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన.



అధికారులు స్పందించాలని విజ్ఞప్తి. అనంతగిరి మండలం. నవంబర్ 14. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలం. గిరిజన గ్రామాలకు రవాణా కష్టాలు తీర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమం అనంతగిరి మండలంలో నత్తనడకన సాగుతోంది. సుమారు రూ. 11.30 కోట్ల భారీ వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులు గుత్తేదారు నిర్లక్ష్యమో, అధికారుల పర్యవేక్షణ లోపమో రహదారి పనులు ముందుకు సాగకపోవడంతో గిరిజనులు నిత్యం తీవ్రమైన కష్టాలు అనుభవిస్తున్నారు.

రెండు పంచాయతీల ప్రజలకు తప్పని తిప్పలు.

అనంతగిరి నుంచి రేగం, మాలింగవలస, తెల్లారిపాడు, తేనెపుట్టు, మద్దిగరువు, నందిగుమ్మి తదితర గ్రామాల మీదుగా లంగుపర్తి పంచాయతీ పరిధిలోని బొడ్డపుట్టు, పెదబయలు గ్రామాల వరకు ఈ రహదారి నిర్మించాల్సి ఉంది. ఈ రోడ్డు పూర్తయితే రెండు పంచాయతీల పరిధిలోని గిరిజన గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. కానీ పనులు నిలిచిపోవడంతో కనీస నిత్యావసర సరుకులు తెచ్చుకోవాలన్నా గిరిజనులు కిలోమీటర్ల కొద్దీ కాలినడకన నడుస్తున్న రెండు పంచాయితీల ప్రజలకు తప్పని తిప్పలుగా మారిందని పలు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

సరైన రహదారులు లేక గిరిజనులకు తప్పని డోలి మోతలు

సరైన రహదారి లేకపోవడంతో అత్యవసర సమయాల్లో గిరిజనుల ప్రాణాలు గాలిలో దీపంలా మారుతున్నాయి. గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, అనారోగ్యానికి గురైన వారిని ఆసుపత్రులకు తరలించేందుకు నేటికీ 'డోలి మోతలే' దిక్కవుతున్నాయి. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను డోలీలలో మోసుకుంటూ ప్రభుత్వ ఆసుపత్రులకు చేర్చడానికి తీవ్ర అవస్థలు పడుతున్నామని గిరిజనులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

రూ 38. కోట్ల ఏకలవ్య పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన.

ఈ రహదారిని ఆనుకుని పాతకోట గ్రామ సమీపంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రూ. 38 కోట్ల నిధులతో ఏకలవ్య ఆదర్శ పాఠశాల నిర్మాణం జరుగుతోంది. ఇక్కడ చదువుకునే విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడానికి తల్లిదండ్రులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అనంతగిరి నుంచి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ పాఠశాల నుంచి పిల్లలను అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి లేదా ఇతర పనుల నిమిత్తం బయటకు తీసుకురావాలంటే తల్లిదండ్రులు మూడు కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణించాల్సి వస్తోంది.

అధికారులు స్పందించాలని విజ్ఞప్తి.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఇంజనీరింగ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పనుల్లో జాప్యం చేస్తున్న గుత్తేదారుపై చర్యలు తీసుకుని, నాణ్యతతో కూడిన రహదారి నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి తమ రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైద్య చికిత్సకు జై భీమ్ యువసేన ఫౌండేషన్ రూ.28 వేల ఆర్థిక సాయం

బాలల దినోత్సవం రోజున చిన్నారుల చేతుల మీదుగా అందజేత.



పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 14. జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, శనివారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇద్దరు అనారోగ్య బాధితులకు చిన్నారుల చేతుల మీదుగా 28 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఫౌండేషన్‌కు చెందిన150 మంది సభ్యులు అందించిన రూ.28,000 విరాళాలతో యలమంచిలి మండలం సంగటిరేవు గ్రామానికి చెందిన శ్రీమతి మాంద్రు సత్యవతి (55) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా, ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ.14,000 ఆర్థిక సహాయం అందించారు. పాలకొల్లు శంభునిపేటకు చెందిన శ్రీ వల్లూరి రమేష్ బాబు పక్షవాతంతో బాధపడుతుండటంతో ఆయనకు రూ.14,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ సమాజంలో కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే జై భీమ్ యువసేన ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి నెలా 150 మందికి పైగా సభ్యులు తమకు తోచిన సహాయాన్ని అందిస్తూ మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్నారని అన్నారు. బాలల దినోత్సవం రోజున చిన్నారుల చేతుల మీదుగా సహాయం అందించడం వెనుక ఒక గొప్ప ఆశయం ఉందని, చిన్న వయసు నుంచే పిల్లల్లో సేవాభావం, దాతృత్వం, తోటి మనిషికి సహాయం చేయాలనే మానవత్వపు విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. రేపటి సమాజానికి సేవా గుణం కలిగిన పౌరులను అందించడమే తమ ఆకాంక్ష అని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే మా ఆశయం అనే సంకల్పంతో జై భీమ్ యువసేన ఫౌండేషన్ తన సేవా ప్రయాణాన్ని కొనసాగిస్తోందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాయపూడి భవాని ప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులు గా నేడు సహాయం అందిస్తున్నవారు రేపు సమాజానికి సేవ చేసే గొప్ప వ్యక్తులుగా ఎదగడానికి పునాది అవుతుందని అన్నారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బంగ సంసోను మాట్లాడుతూ సభ్యులందరి ఐక్యత, సేవా దృక్పథమే ఫౌండేషన్‌కు నిజమైన బలమని అన్నారు. ఆపదలో ఉన్నవారికి మనం అందించే చిన్న సహాయం వారి కుటుంబాలకు ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

కూటమి బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి అల్లూరి నాగమణి!







:-కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు సతీమణిగా బరిలోకి.. ఇంటింటి ప్రచారంతో ప్రజల్లోకి!



కౌతాళం నవంబర్ 14 ప్రజా జ్యోతి కౌతాళం గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కూటమి బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి అల్లూరి నాగమణి ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు సతీమణి అయిన అల్లూరి నాగమణికి కూటమి నాయకులు, కార్యకర్తలు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు అందజేస్తూ తమ అభ్యర్థిత్వాన్ని పరిచయం చేసుకున్నారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వారి ఆదరాభిమానాలు కోరారు.ప్రచార కార్యక్రమంలో పలువురు నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొని అల్లూరి నాగమణికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆదరణతో సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యం తో అల్లూరి నాగమణి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

కార్తిక మాసానికి సముద్ర తీరాల్లో పటిష్ట భద్రత



బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) కార్తిక మాసం సందర్భంగా సముద్ర స్నానాలకు వచ్చే భక్తులు, యాత్రికుల భద్రతకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లాలోని సూర్యలంక, వాడరేవు, రామాపురం తదితర సముద్ర తీర ప్రాంతాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ప్రమాదకరమైన సముద్ర ప్రాంతాలను గుర్తించి ఎరుపు రంగు జెండాలు ఏర్పాటు చేశామని, వాటిని దాటి ఎవరూ సముద్రంలోకి వెళ్లరాదని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.కార్తిక మాసం నేపథ్యంలో బాపట్ల జిల్లాతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు సముద్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉన్నందున ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. సముద్ర తీరాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, లైఫ్ జాకెట్లు ధరించిన పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు. బోట్ల ద్వారా సముద్ర తీర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ, హ్యాండ్ మైకుల ద్వారా ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తామని వివరించారు.భక్తులు నిర్దేశించిన ప్రాంతాల్లోనే పుణ్యస్నానాలు ఆచరించాలని, సముద్ర అలల ఉద్ధృతిని దృష్టిలో ఉంచుకుని పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత సముద్ర స్నానాలకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. చిన్నపిల్లలు, వృద్ధుల విషయంలో కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని కోరారు.అలాగే దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి ఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తామని, మహిళల భద్రతకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. సముద్ర తీర ప్రాంతాల్లో ఈత కొట్టడం, ఆటలు ఆడటం ప్రమాదకరమని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. వాహనదారులు నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలను నిలిపి ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించరాదన్నారు. భక్తులు, యాత్రికులు పోలీస్ శాఖకు సహకరిస్తూ సురక్షితంగా పుణ్యస్నానాలు ఆచరించాలని ఎస్పీ కోరారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్ 112 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8333813228ను సంప్రదించాలని సూచించారు.

చెవుటూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కూటమి ప్రభుత్వం తరఫున జనసేన పార్టీ నేత పసుపులేటి నరేష్....!!



జి.కొండూరు :(నవంబర్ 14,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు): ఈనెల 26వ తేదీ జరుగునున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో జి.కొండూరు మండల పరిధిలోని చెవుటూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా కూటమి ప్రభుత్వం తరఫున జనసేన పార్టీ యువ నేత పసుపులేటి నరేష్ సర్పంచుగా పోటీ చేస్తుండడంతో.... చెవుటూరు గ్రామానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పసుపులేటి నరేష్ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయి. మంచి మనసు కలిగిన యువ నాయకుడుగా,సేవగుణం,దానగుణం కలిగిన నాయకుడిగా గ్రామంలో పేరు గడించాడని చెప్పవచ్చు. విద్యా అర్హతలు కలిగిన విద్యావేత్తగా... రైతు కుటుంబం నుండి వచ్చి కష్ట-నష్టాలు తెలిసిన రైతుబిడ్డగా...పేద రోగులకు ఉచిత సేవ అందించాలని ల్యాబ్ టెక్నీషిన్ గా పేదలకు ఏ సహకారం కావాలన్న తన వంతు ఆర్థిక చేయూత అందిస్తూ...ఆర్థిక సహాయం అందించే మంచి దానగుణం కలిగిన మనసున్న మనిషిగా... ప్రజల్లో మంచి పేరు సంపాదించాడని చెప్పవచ్చు. పసుపులేటి నరేష్ రాజకీయాల పై మంచి అవగాహన కలిగిన నాయకుడు... గత ఎన్నికల్లో 2024 సంవత్సరంలో జనసేన పార్టీ యువనేతగా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గెలుపు కోసం విశేషంగా కృషి చేశాడని నేడు చెవుటూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గా పసుపులేటి నరేష్ ని ఎన్నికల్లో మెజార్టీతో గెలిపించుకొని తీరతామని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు చెబుతున్నారు. అలాగే గ్రామంలో ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా పసుపులేటి నరేష్ గెలుపు కోసం కృషి చేయాలని పత్రికాముఖంగా కోరుతున్నారు. పసుపులేటి నరేష్ సర్పంచుగా గెలుపొందితే చెవుటూరు గ్రామ అభివృద్ధి చెందుతుందని, తాత్కాలిక సమస్యలు దీర్ఘకాల సమస్యలు పరిష్కరించబడతాయని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఏది... ఏమైనా పసుపులేటి నరేష్ గెలుపొందాలని ఆశిద్దాం...!!

శంఖవరం సర్పంచ్ బరిలో పర్వత జానకిదేవి

మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ ఆశీస్సులతో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం



శంఖవరం: నవంబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శంఖవరం సర్పంచ్ అభ్యర్థిగా పర్వత రాజబాబు సతీమణి పర్వత జానకిదేవి ఎన్నికల బరిలో నిలిచారు. మాజీ శాసనసభ్యులు పర్వత బాపనమ్మ ఆశీస్సులతో ఆమె శనివారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.తన అభిమానులు, అనుచరులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆదరణ, ఆశీర్వాదాలు కోరుతూ తనను సర్పంచ్‌గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.గత 15 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ సభ్యురాలిగా సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉంటూ ప్రజలకు తన వంతు సేవలందిస్తున్న పర్వత జానకిదేవి, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఆమె ప్రచారంతో శంఖవరం గ్రామంలో ఎన్నికల సందడి నెలకొంది.

ఘనంగా అయ్యప్ప స్వామి 35వ లక్ష బిల్వార్చన, పడిపూజ మహోత్సవం!

అధిక సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు..
భక్తిశ్రద్ధలతో పేటతుల్లి, ప్రత్యేక పూజలు



శంఖవరం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి న్యూస్):ఏకాకినాడ జిల్లా శంఖవరం మండల కేంద్రంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం అయ్యప్ప స్వామి 35వ లక్ష బిల్వార్చన, పడిపూజ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సుమారు 600 మంది అయ్యప్ప స్వాములు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 4 గంటల నుంచి శంఖవరం, పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు వివిధ రకాల పుష్పాలు, రంగులతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం స్వాములు సైతం అలంకరించుకొని అయ్యప్ప నామస్మరణ, భక్తి గీతాల ఆలాపనతో గ్రామ పురవీధుల్లో పేటతుల్లి కార్యక్రమాన్ని భక్తిపారవశ్యంతో నిర్వహించారు. అనంతరం రాత్రి 7 గంటలకు గ్రామ పెద్దలు, ప్రజలు, అయ్యప్ప స్వాముల సహకారంతో ప్రత్యేకంగా అలంకరించిన అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. గురుస్వామి తేటగుంట తిమ్మాపురానికి చెందిన ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా చదువుల సాయికుమార్ ఆచార్యులచే వినాయక పూజ నిర్వహించగా, కనిగిరి శ్రీను, జట్ల లోవరాజు స్వాములు లక్ష బిల్వార్చన పూజను నిర్వహించారు. అనంతరం పిళ్ళాణం వీరబాబు స్వామి ఆధ్వర్యంలో పడిపూజ ఘనంగా నిర్వహించారు.పూజల అనంతరం స్వాములకు, భక్తులకు పలహారం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురుస్వాములు పర్వత సుభాష్, పర్వత చంటిబాబు, బైరా రామారావు, కందా శివ, మరోతు తాతాజీ, పడాల శ్రీను మాట్లాడుతూ.. అయ్యప్ప మాలధారణ చేసిన భక్తుల కోసం అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో 41 రోజులపాటు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో ఇప్పటివరకు 34 లక్ష బిల్వార్చన, పడిపూజ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేసుకొని, 35వ లక్ష బిల్వార్చన, పడిపూజను కూడా ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం సభ్యులు కొత్తుం శ్రీను, కొల్లుబోయిన భగవాన్, బొల్లు రాజా, సకిరెడ్డి ప్రభాకర్, ఎం.వి.ఆర్. చౌదరి, ముత్తుం శ్రీను కర్రి రాము తదితరులతో పాటు సుమారు 600 మంది అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

అధికార పార్టీ కూటమి బలపరచిన కౌతాళం మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప సతీమణి శ్రీమతి గాండ్ల శ్రీయ









కౌతాళం,నవంబర్ 14 ప్రజా జ్యోతి మండల కేంద్రమైన కౌతాళంలో తదితర వార్డులో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ రోడ్ల అభివృద్ధి మరియు మంచినీటి సరఫరా ఇంటి పట్టాల సమస్యలతో పాటు పలు సమస్యలను ప్రజలు అధికార కూటమి ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థి గాండ్ల శ్రీయ దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలు తెలిపిన సమస్యలపై అధికార కూటమి బలపరిచిన కౌతాళం మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి గాండ్ల శ్రీయ ప్రజలు తెలిపిన సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కౌతాళం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చౌదరి బసవరాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, కాశీ విశ్వనాథ్, రాజాబాబు జనసేన నాయకులు రాంబాబు, రామాంజనేయులు, స్వామి దాస్,పుగ్గి ఈరన్న, పుగ్గి రంగస్వామి, సిద్దు, మల్లికార్జున, లక్ష్మయ్య, చంద్రప్ప, చిరంజీవి, మంజునాథ, భీమయ్య, రఘురాం, పింజరి బాబు తదితరులు పాల్గొన్నారు

పాఠశాలల సోషల్ ఆడిట్ వాయిదా వేయాలి

-డిఆర్ఓ, డిఇఓ, ఎస్ఎస్ఎ ఏపీసీలకు ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక వినతి.



బద్వేల్ స్టాప్ రిపోర్టర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి) ఒకవైపు పాఠశాలల్లో సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షల నిర్వహణ, మరోవైపు పంచాయతీ ఎన్నికల శిక్షణా తరగతులు, విధుల నిర్వహణ జరుగుతున్న నేపథ్యంలో పాఠశాలల్లో సోషల్ ఆడిట్ నిర్వహణకు షెడ్యూల్ ఇవ్వటం తగదని, ఈ షెడ్యూల్ ను తక్షణమే వాయిదా వేయాలని కడప జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక డిఆర్ఓ కె.మల్లికార్జునుడు, డీఈవో షేక్ షంషుద్దీన్, ఎస్ఎస్ఏ ఏపీసి ఎం.అనురాధ లకు విజ్ఞప్తి చేసింది. శనివారం ఉదయం కడప జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాల్లో డిఆర్ఓ, ఎస్ఎస్ఏ ఏపిసి, డిఈఓ లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పాలకొండయ్య, ఏపీటీఎఫ్ (1938) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.అబ్దుల్లా, పిఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.వి.సుబ్బారెడ్డి, బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.హరి కొండయ్య లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు, పాఠశాలల్లో సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించ తలపెట్టిన సోషల్ ఆడిట్ ను వాయిదా వేయాలని సర్వ శిక్ష రాష్ట్ర అధికారులకు ఉపాధ్యాయ సంఘాలు చేసిన వినతిని ఏమాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా షెడ్యూల్ ను విడుదల చేయడం తగదన్నారు. ఇప్పటికే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రిటర్నింగ్ అధికారులుగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమింపబడి విధులు నిర్వహిస్తున్నారన్నారు. మరోవైపు పాఠశాలల్లో సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలు-1 జరుగుతున్నాయన్నారు. ఈ పరిస్థితులలో సోషల్ ఆడిట్ నిర్వహణకు సర్వ శిక్ష అధికారులు షెడ్యూల్ విడుదల చేయడం ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురి చేయడమేనని ఆరోపించారు. పాఠశాలల గ్రాంట్స్ బిల్లుల సమర్పణ విధానాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా కష్టతరంగా మార్చివేశారన్నారు. కేవలం 50 శాతం గ్రాంట్స్ ను మాత్రమే మంజూరు చేస్తూ కొత్త నిబంధనలతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. బిల్లులు సమర్పించే విధానాన్ని సరళీకృతం చేయాలని ఉపాధ్యాయ సంఘాలు చేసిన విజ్ఞప్తిని పెడచెవిన పెట్టడం సహేతుకం కాదన్నారు. మండలాల వారీగా మండల కేంద్రాలలో నిర్వహించాల్సిన సోషల్ ఆడిట్ ను డివిజన్ కేంద్రంలో నిర్వహించడం వల్ల, ఉపాధ్యాయులకు ఆర్థిక భారంతో పాటు, ఏకోపాధ్యాయ పాఠశాలల ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా సర్వ శిక్ష అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడం తగదన్నారు. తక్షణమే సోషల్ ఆడిట్ ను డిసెంబర్ రెండవ వారానికి వాయిదా వేయడంతో పాటు, పాఠశాలల గ్రాంట్స్ బిల్లుల సమర్పణ విధానాన్ని సరళీకృతం చేయాలని, ఆడిట్ ను డివిజన్ కేంద్రంలో కాకుండా మండల స్థాయిలో నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆడిట్ ను బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు. ఉపాధ్యాయ సంఘాల వినతి పై స్పందించిన డిఆర్ఓ కె.మల్లికార్జునుడు మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి ఆడిట్ ను వాయిదా వేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, నాయకులు ప్రకాష్ బాబు, ఏపీటీఎఫ్ (1938) నాయకులు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కత్తిపూడి సర్పంచ్ ఏకగ్రీవానికి రూ.2 కోట్ల ఆఫర్!

కూటమి కూడా ఇస్తే పోటీ నుంచి తప్పుకుంటాం..
వైసీపీ నేతల సంచలన ప్రకటన



శంఖవరం, నవంబర్ 14 (ప్రజాజ్యోతి న్యూస్) శంఖవరం మండలం కత్తిపూడి పంచాయతీ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం చేస్తే రూ.2 కోట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రకటించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈ ప్రకటన చేశారు.గ్రామ అభివృద్ధి, రాజకీయ విభేదాలు లేకుండా ఉండేందుకే ఈ ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. కూటమి పార్టీలు కూడా రూ.2 కోట్లు ఇచ్చేందుకు ముందుకు వస్తే తాము పోటీ నుంచి తప్పుకుని ఏకగ్రీవానికి సహకరిస్తామని స్పష్టం చేశారు.వైసీపీ నేతల ప్రకటనతో కత్తిపూడిలో సర్పంచ్ ఎన్నికల రాజకీయం వేడెక్కింది. దీనిపై కూటమి నేతలు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఈ కార్యక్రమంలో నాయకులు గౌతు స్వామి, గౌత వాసు, గాబు కృష్ణ, మాజీ సర్పంచ్ ఎల్లాజీ, గౌతు సుబ్రహ్మణ్యం, పెయ్యాల రాజా తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లు అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవు

- డిఎస్పీ రాజేంద్రప్రసాద్



బద్వేల్ స్టాప్ రిపోర్టర్ నవంబర్ 14 (ప్రజా జ్యోతి) గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నామినేషన్లు వేసే వారిని ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. శనివారం సాయంత్రం బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ నామినేషన్లు వేయడానికి వచ్చే అభ్యర్థులను ఎవరు కూడా ఇబ్బంది పెట్టకూడదు అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఎన్నికల ప్రక్రియకు ఎవరైనా అవాంతరాలు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి క్లస్టర్ కు ఒక యస్.ఐ ని ఇన్చార్జిగా పెడుతున్నామని, ప్రతి మండలానికి కూడా ఒక సీఐ,ఎస్ఐ కూడా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పర్యవేక్షిస్తారన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నామినేషన్లు వేసుకోవడానికి పోలీస్ వ్యవస్థ గట్టిగా పని చేస్తుందన్నారు.బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ ,163 బి.యన్.యన్.ఎస్ యాక్ట్ అమలులో ఉందని,ఐదు మందికి మించి ఎక్కువమంది గుమి కూడరాదన్నారు. అలా గుమి కూడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలన్నారు.ఈ సమావేశం లో బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ, బద్వేల్ రూరల్ సీఐ కృష్ణయ్య లు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల సర్పంచ్ అభ్యర్థిగా షేక్ సునిహా పేరు ఖరారు



పోరుమమిళ్ల 14 నవంబర్ (ప్రజా జ్యోతి ప్రతినిధి) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) తరఫున పోరుమామిళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా షేక్ సునిహా పేరును ప్రకటించినట్లు పార్టీ నాయకులు నల్లేరు విశ్వనాథరెడ్డి తెలిపారు. తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఈ అధికారిక ప్రకటన చేశారు.ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా ప్రజాసేవలో కొనసాగుతున్న షేక్ అన్వర్ చేసిన సేవలను పార్టీ గుర్తించిందని పేర్కొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఆయన కుమార్తె షేక్ సునిహాకు ఈ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించినట్లు ఆయన వివరించారు. ఈ నెల 26వ తేదీన జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ బలపరిచిన అభ్యర్థి షేక్ సునిహాకు ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పోరుమామిళ్ల ప్రజలను కోరారు. స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు.

అయ్యప్ప స్వామి పడిపూజకు రూ.40 వేల విరాళం





శంఖవరం, నవంబర్ 14, (ప్రజాజ్యోతి న్యూస్): శంఖవరం మండల కేంద్రంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పడిపూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్ రూ.20 వేలు, కొత్తుం నాగు రూ.20 వేలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులకు విరాళాల నగదును అందించి, 35 సంవత్సరాలుగా పడిపూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న స్వాములను అభినందించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

బాపట్ల జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు

గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు ఈ నెల 26న పోలింగ్



బాపట్ల నవంబర్ 14 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల జిల్లాలో 351 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎన్నికల షెడ్యూల్ వివరాలను వెల్లడించారు.జిల్లాలో 3,362 వార్డులకు ఎన్నికలు జరగనుండగా, 3,770 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 8,67,954 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 4,23,910 మంది పురుషులు, 4,43,995 మంది మహిళలు, 49 మంది ఇతర ఓటర్లు ఉన్నారని వివరించారు. తొలి విడతలో పర్చూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలు, రెండో విడతలో వేమూరు, చీరాల నియోజకవర్గాల పరిధిలోని ఏడు మండలాలు, మూడో విడతలో బాపట్ల, రేపల్లె నియోజకవర్గాల పరిధిలోని ఏడు మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.తొలి విడత ఎన్నికలకు ఈ నెల 15 నుంచి 17 వరకు నామినేషన్లు స్వీకరించి, 18న పరిశీలన చేపడతారు. 19, 20 తేదీల్లో అప్పీళ్ల పరిష్కారం, 21న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. ఈ నెల 26న పోలింగ్ నిర్వహించి అదే రోజు ఓట్ల లెక్కింపు చేపడతారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు నిర్వహిస్తారు.ఏకగ్రీవంగా ఎన్నిక య్యే గ్రామ పంచాయతీలకు జనాభా ప్రాతిపదిక న రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.బాపట్ల మున్సిపాలిటీలోనూ ఈ నెల 26న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 14 నుంచి 16వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 17న పరిశీలన, 19న ఉపసంహరణ ప్రక్రియ పూర్తిచేసి తుది జాబితా ప్రకటిస్తారు. ఓటర్లు తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, సమస్యలుంటే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి నగేష్ కుమారి, మున్సిపల్ కమిషనర్ హాసిని పాల్గొన్నారు.

పంచాయతీ పోరుకు 'ఖాకీ' కవచం.. పోరుమామిళ్లలో పటిష్ట బందోబస్తు!

పోరుమామిళ్ల, 14 నవంబర్ (ప్రజా జ్యోతి ప్రతినిధి) నామినేషన్ క్లస్టర్ కేంద్రాలను పరిశీలించిన పోరుమామిళ్ల సీఐ ఆర్.జి. సుబ్రహ్మణ్యం 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు కడప జిల్లా ఎస్పీ ఆదేశాలు, మైదుకూరు ఎస్డీపీఓ పర్యవేక్షణలో ముమ్మర ఏర్పాట్లు గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో, పోరుమామిళ్ల మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. కడప జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మైదుకూరు ఎస్డీపీఓ స్వీయ పర్యవేక్షణలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) ఆర్.జి. సుబ్రహ్మణ్యం శనివారం మండలంలోని పలు నామినేషన్ క్లస్టర్ హెడ్ క్వార్టర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లస్టర్ కేంద్రాల వద్ద భద్రతపై సమీక్షపోరుమామిళ్ల ఎస్ఐ, పోలీస్ సిబ్బందితో కలిసి సీఐ సుబ్రహ్మణ్యం మండలంలోని ప్రధాన నామినేషన్ క్లస్టర్ కేంద్రాలుగా గుర్తించిన పోరుమామిళ్ల టౌన్, రంగసముద్రం, అక్కల్ రెడ్డిపల్లె, టేకూరుపేట మరియు టి. చల్లగిరిగేల కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు, మద్దతుదారుల రద్దీని నియంత్రించేందుకు అవసరమైన బారికేడ్లు, పార్కింగ్ స్థలాలు మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై సిబ్బందికి కీలక సూచనలు జారీ చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించి పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఐ ఆర్.జి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున మండల వ్యాప్తంగా 144 సెక్షన్ మరియు 30 పోలీస్ యాక్ట్ కఠినంగా అమలులో ఉన్నాయని తెలిపారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ర్యాలీలు, గుంపులుగా చేరడం, టపాసులు కాల్చడం, మైకులు ఉపయోగించడం వంటి వాటికి అనుమతి లేదని స్పష్టం చేశారు."ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ ముగిసేందుకు అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలి. ఎన్నికల నియమావళిని అతిక్రమించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు



తీసుకుంటాం." ఆర్.జి. సుబ్రహ్మణ్యం, పోరుమామిళ్ల సీఐ ఆంధ్రప్రదేశ్‌లో తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ నవంబర్ 15 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో, పోరుమామిళ్ల మండలంలో పోలీసుల ముందస్తు చర్యలు స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. 2026 వీడియో ద్వారా ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ మరియు నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

తప్పవు ఎస్పీ వకుల్ జిందాల్



గుంటూరు నవంబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి) మున్సిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గుంటూరు జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. మంగళగిరి, పొన్నూరు మున్సిపాలిటీల్లో ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియతో పాటు రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో ఇద్దరు ప్రతినిధులకు మాత్రమే కేంద్రంలోకి అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రాల చుట్టూ 150 మీటర్ల పరిధిలో ర్యాలీలు, ఊరేగింపులు, గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమన్నారు. జిల్లాలో అమలులో ఉన్న 30 పోలీస్ యాక్ట్, సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ నిషేధాజ్ఞలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించి భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. నామినేషన్ల సందర్భంగా ఘర్షణలు, బెదిరింపులు, గొడవలకు పాల్పడినా, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేందుకు అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు ఎన్నికల నియమావళిని గౌరవించాలని, పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్పీ వకుల్ జిందాల్ విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ పాలనకు ఆకర్షితులై టీడీపీలోకి వైఎస్సార్‌సీపీ నాయకులు

- ఎమ్మెల్యే కూన రవికుమార్ సమక్షంలో టీడీపీలో చేరిన కొత్తపల్లి లక్ష్మణ దాసు, జయమ్మ ,పలు కుటుంబాలు



ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్: ఆమదాల వలస నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరుతోంది.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు టీడీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే, రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ పేర్కొన్నారు.ఈ క్రమంలో ఆమదాలవలస నియోజకవర్గ కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాంధీనగర్ 1 కు చెందిన కొత్తపల్లి లక్ష్మణ దాసు, జయమ్మ తో పాటు మరికొన్ని కుటుంబాలు తెలుగు దేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ సమక్షంలో వారు టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ఎమ్మెల్యే స్వయంగా పార్టీ కండువాలు వేసి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయక త్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి కీ సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



బాపట్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కాగిత సుధీర్ బాబు నామినేషన్



బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కాగిత సుధీర్ బాబు (ఎజ్రయ్య) నామినేషన్ దాఖలు చేశారు. మాజీ డిప్యూటీ స్పీకర్ మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆయన నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.దీర్ఘకాలంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో అనుబంధం కొనసాగిస్తూ, పార్టీని వీడకుండా పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కాగిత సుధీర్ బాబుకు పట్టణ రాజకీయాల్లో ప్రత్యేక పరిచయం ఉంది. పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండటంతో పట్టణంలో ఆయనకు గుర్తింపు ఉంది. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఆయన నామినేషన్ దాఖలు చేయడం పార్టీ శ్రేణుల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేడంగి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు.



పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 14. వేడంగి మెయిన్ ప్రాథమిక పాఠశాల నందు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా శనివారం బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. తొలుత పాఠశాల ఆవరణలో ఉన్న నెహ్రూ విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి పెద్దిరాజు, ఉపాధ్యాయులు, పూలమాల వేసి నివాళులు అర్పించారు. వేడంగి గ్రామస్తులు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ భూపతి రాజు వెంకట నరసింహారాజు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అంగన్వాడీ చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ అందచేసిన బిస్కెట్ ప్యాకెట్లను పాఠశాల ఉపాధ్యాయ బృందం అందచేసిన స్వీట్స్ ను విద్యార్థులకు పంచారు. నెహ్రూ జీవిత విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు.

బారసాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షుడు ముప్పానేని శ్రీనివాసరావు మనవడి బారసాల వేడుకలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆలమూరు జనార్దన స్వామివారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు.. భక్తులకు అన్నప్రసాద వితరణ.



ఆలమూరు, నవంబర్ 14 (ప్రజాజ్యోతి):కార్తిక మాసం సందర్భంగా ఆలమూరు గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్దన స్వామివారి ఆలయం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. కార్తిక మాస శుద్ధ పంచమి, శనివారం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని క్యూలైన్లలో బారులుతీరి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో వెలుగులు విరజిమ్ముతున్న దీపాల మధ్య జ్యోతిర్మయంగా కొలువుదీరిన జనార్దన స్వామివారిని దర్శించుకుని భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. భక్తుల నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ సభ్యులు, ఈవో నరేంద్రకుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఏర్పాట్లను వారు స్వయంగా పర్యవేక్షించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్తిక మాస పవిత్ర సమయంలో స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

సీతాదేవిని యుద్ధవీరురాలిగా చిత్రించడం సమంజసం కాదు

- మాజీ ఉప కులపతి , వాల్మీకి రామాయణ పరిశీలకులు ప్రొఫెసర్ హెచ్ లజపతిరాయ్
- వాల్మీకి రామాయణంలో సీత వ్యక్తిత్వానికి భిన్నంగా సినిమా చిత్రీకరణపై అభ్యంతరం
- మహిళా సాధికారత అంటే ఆయుధం పట్టి యుద్ధం చేయడం మాత్రమే కాదు.. ఆత్మగౌరవం, ధర్మనిష్ఠే అసలైన శక్తి

విజయనగరం , ప్రజాజ్యోతి న్యూస్:రామాయణం వంటి మహత్తర ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్కరించే క్రమంలో మూలగ్రంథాల ప్రామాణికతను, పాత్రల అసలు వ్యక్తిత్వాలను గౌరవించాలని మాజీ ఉపకులపతి, వాల్మీకి రామాయణ పరిశోధకులు ప్రొఫెసర్ హెచ్. లజపతిరాయ్ అభిప్రాయపడ్డారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కిన 'రామాయణ' చిత్రంలో సీతాదేవిని ఆయుధాలు ధరించి రాక్షసులతో పోరాడే యుద్ధవీరురాలిగా చిత్రిస్తున్నారనే ప్రచారంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. వాల్మీకి రామాయణంలో సీతాదేవి వ్యక్తిత్వం ఈ తరహా యుద్ధవీరురాలి చిత్రణకు భిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు.

ఆయుధం కాదు.. ఆత్మగౌరవమే సీతాదేవి అసలైన శక్తి

మహర్షి వాల్మీకి సీతాదేవిని కేవలం సహనమూర్తిగా, త్యాగశీలిగా మాత్రమే కాకుండా ధైర్యం, వివేకం, ఆత్మగౌరవం, ధర్మనిష్ఠ, మానసిక స్థైర్యం కలిగిన మహోన్నత స్త్రీగా చిత్రించారని లజపతిరాయ్ వివరించారు. ముఖ్యంగా అశోకవనంలో రావణుడి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా తన ఆత్మగౌరవాన్ని కాపాడుకున్న సీతాదేవి వ్యక్తిత్వమే ఆమె అసలైన శక్తికి నిదర్శనమన్నారు. రావణుడి వద్ద సైన్యం, ఆయుధ సంపత్తి, అపారమైన భౌతిక బలం ఉన్నప్పటికీ.. ఒంటరిగా ఉన్న సీతాదేవి తన నైతిక బలంతో అతడిని ఎదిరించిందని పేర్కొన్నారు.

మహిళా సాధికారతకు సీతాదేవి గొప్ప ప్రతీక

మహిళా సాధికారత అంటే ప్రతి మహిళ ఆయుధం పట్టి యుద్ధం చేయడమే కాదని, అన్యాయాన్ని ప్రశ్నించడం, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవడం,ఆత్మగౌరవంతో జీవించడం కూడా నిజమైన సాధికారతేనని స్పష్టం చేశారు. అరణ్యవాసానికి వెళ్లే విషయంలో తన అభిప్రాయాన్ని ధైర్యంగా వెల్లడించడం, రావణుడి ప్రలోభాలను తిరస్కరించడం, హనుమంతుడు తనను వెంటనే రాముడి వద్దకు తీసుకెళ్తానన్నప్పుడు వివేకంతో తన నిర్ణయాన్ని తెలియజేయడం సీతాదేవి స్వతంత్ర ఆలోచనా శక్తికి నిదర్శనాలని పేర్కొన్నారు. ఈ లక్షణాలను చూపించడానికి ఆమెను యుద్ధవీరురాలిగా చిత్రించాల్సిన అవసరం లేదన్నారు.

అద్భుత రామాయణం ఆధారమైతే స్పష్టత ఇవ్వాలి

సీతాదేవి యోధురాలి పాత్ర చిత్రణకు అద్భుత రామాయణం లోని ఘట్టాలను ఆధారంగా తీసుకున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో లజపతిరాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాల్మీకి రామాయణం, అద్భుత రామాయణం, కంబ రామాయణం, తులసీదాస్ రామచరితమానస్ వంటి గ్రంథాలకు వాటి స్వంత సాహిత్య, ఆధ్యాత్మిక ప్రత్యేకతలు ఉన్నాయని గుర్తుచేశారు. అద్భుత రామాయణంలో సహస్రశిర రావణుడికి సంబంధించిన ఘట్టంలో సీతాదేవి మహాశక్తి స్వరూపాన్ని ఆవిష్కరించే విభిన్నమైన చిత్రణ ఉందన్నారు. అయితే ఒక సంప్రదాయంలోని పాత్ర లక్షణాలను మరో సంప్రదాయంలోని మూలకథనంలో భాగంగా చూపించేటప్పుడు స్పష్టత అవసరమని అభిప్రాయపడ్డారు. వివిధ రామాయణ సంప్రదాయాలను సమన్వయం చేయడంలో తప్పులేదని, కానీ ఏ సంప్రదాయంలోని అంశాలను స్వీకరిస్తున్నారో ప్రేక్షకులకు తెలియజేయాలని సూచించారు.

సినీ దర్శకులకు సాంస్కృతిక బాధ్యత ఉండాలి

రామాయణం కోట్లాది మంది విశ్వాసాలు, ఆచారాలు, సంస్కృతితో ముడిపడిన మహాకావ్యమని, దానిని తెరకెక్కించేటప్పుడు సృజనాత్మక స్వేచ్ఛతో పాటు సాంస్కృతిక బాధ్యత కూడా ఉండాలని లజపతిరాయ్ పేర్కొన్నారు. సినిమాలు, టెలివిజన్, డిజిటల్ మాధ్యమాల ద్వారా యువతరం రామాయణ పాత్రలను తెలుసుకుంటున్న నేపథ్యంలో దర్శకులు, నిర్మాతలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రామాయణ ఇతివృత్తంతో సినిమాలు నిర్మించేవారు సంస్కృత పండితులు, రామాయణ పరిశోధకులు, భారతీయ జ్ఞాన సంపద నిపుణుల సలహాలు తీసుకోవడం అవసరమని సూచించారు.

వాల్మీకి రామాయణ ప్రామాణికతను కాపాడాలి

జాతీయ విద్యా విధానం--2020లో భారతీయ జ్ఞాన సంపద, ప్రాచీన సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాల అధ్యయనానికి ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు.రామాయణం ద్వారా



ధర్మం, నాయకత్వం, పరిపాలన, కుటుంబ విలువలు, మహిళా గౌరవం వంటి అంశాలను నేటి తరానికి పరిచయం చేయవచ్చన్నారు. సీతాదేవి వ్యక్తిత్వంలోని నైతిక ధైర్యం, ఆత్మగౌరవం, వివేకం, మానసిక దృఢత్వాన్ని తెరపై సమర్థవంతంగా ఆవిష్కరించవచ్చని తెలిపారు.సీతాదేవిని బలహీనురాలిగా చూపించాల్సిన అవసరం లేదని, అదే సమయంలో వాల్మీకి చిత్రించని విధంగా ఆమెను సంప్రదాయ యుద్ధవీరురాలిగా మార్చాల్సిన అవసరం కూడా లేదని లజపతిరాయ్ స్పష్టం చేశారు. సీతాదేవి తన శక్తిని నిరూపించుకోవడానికి చేతిలో ఆయుధం అవసరం లేదని, ఆమె వ్యక్తిత్వమే అత్యంత శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. వాల్మీకి రామాయణాన్ని పరిరక్షిస్తూ, సీతాదేవి ఔన్నత్యాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

బీఎస్పీ చైర్మన్ అభ్యర్థిగా జంగం దాసు నామినేషన్



బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) బాపట్ల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తరఫున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా జర్నలిస్టు, పత్రికాధినేత జంగం దాసు నామినేషన్ దాఖలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు.జర్నలిస్టుగా, పత్రికాధినేతగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన జంగం దాసు ఇప్పుడు రాజకీయ రంగంలోకి అడుగుపెట్టి బీఎస్పీ తరఫున చైర్మన్ పదవికి పోటీ చేస్తున్నారు. బాపట్ల పట్టణ అభివృద్ధి లక్ష్యంగా మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన ఆయన అభ్యర్థిత్వం పట్టణ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఎన్నికల్లో ప్రజల మద్దతు ఏ మేరకు లభిస్తుందో వేచి చూడాలి.

మధుమేహ వ్యాధికి తగిన జాగ్రత్తలు పాటిస్తే నియంత్రించవచ్చు.

గుమ్మలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జి మణిత్యాగి.



పోడూరు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 14. మధుమేహ వ్యాధి ఉన్నవారు ప్రారంభ దశలో గుర్తించి తగిన జాగ్రత్తలు పాటిస్తూ రోజు వారి మందులు వైద్యులు సూచించిన మోతాదు లో వేసుకుంటే నియంత్రణ లో ఉంటుందని గుమ్మలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జి మణిత్యాగి తెలిపారు. అంతర్జాతీయ మధుమేహ దినోత్సవం సందర్భంగా పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మణిత్యాగి పలు సూచనలు చేశారు. మధుమేహం పై త్వరిత చర్య అనే నినాదం తో ముందుకు వెళ్లాలని తెలిపారు. మధుమేహం వ్యాధిని అర్థం చేసుకొని ముందుకు సాగాలని తెలిపారు వ్యాయామం లేకపోవడం ఊబకాయం నూనె వంటలు ఎక్కువ తినడం వంశపారంపర్యం గా కూడా వచ్చే అవకాశం ఉందని తెలిపారు మధుమేహంకు పరీక్షలు చేయించుకుంటూ మందులు సక్రమంగా వాడితే ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె బి కె ఎస్ రమేష్ రెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి జె సత్యనారాయణ పి హెచ్ ఎన్ ఎస్ మీరమ్మ ఆరోగ్య పర్యవేక్షకులు సి హెచ్ యస్ వి యల్ పద్మ కుమారి పి సుధా రాణి తదితరులు పాల్గొన్నారు.

పలు చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు అరెస్ట్



తాళ్లపూడి, నవంబర్ 14, ప్రజాజ్యోతి న్యూస్ తాళ్లపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను కొవ్వూరు రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిడదవోలు చెందిన మహమ్మద్ యాకుబ్ అలీ (21), ఎండి మొహమ్మద్ (21), అబ్దుల్ సమద్ కురేషి (19).లను అరెస్టు చేసినట్లు తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ తెలిపారు. శనివారం సీతంపేట సెంటర్లో వాహన తనిఖీల్లో ఏపి 40 ఏక్యూ 5004 బైక్ పై వెళ్తున్న వీరిని అదుపులోకి తీసుకుని విచారించగా 5 దొంగతనాల కేసుల్లో నేరం అంగీకరించారు. ఈ కేసులను ఛేదించిన కొవ్వూరు రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్సై శ్రీహరి రావు, రవీంద్ర బాబు, కానిస్టేబుళ్లు అనిల్ కుమార్, అప్పారావు లను జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ అభినందించారు

శంఖవరంలో పర్వత ప్రసాద్, సత్యవేణి ఎన్నికల ప్రచారం..

--పూల వర్షంతో ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



కాకినాడ జిల్లా నవంబర్ 14(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) శంఖవరం గ్రామంలోని కొత్తెంవారి వీధిలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం సందడిగా సాగింది. ఈ ప్రచారంలో ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్, సర్పంచ్ అభ్యర్థి పర్వత సత్యవేణి పాల్గొని గ్రామ ప్రజలను కలుసుకుంటూ మద్దతు కోరారు. ఈ సందర్భంగా పర్వత ప్రసాద్, పర్వత సత్యవేణిపై గ్రామ ప్రజలు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

పొందూరులో రెండో విడత పంచాయతీ ఎన్నికలకు ఆరు నామినేషన్ కేంద్రాలు

- ఈ నెల 29న పోలింగ్..
అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన
ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు

పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:పొందూరు మండలంలో రెండో విడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. ఈ నెల 29న జరగనున్న ఎన్నికలకు సంబంధించి మండల వ్యాప్తంగా ఆరు నామినేషన్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఎంపీడీఓ ఎస్. వాసుదేవరావు వెల్లడించారు. ఈ మేరకు శనివారం వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఎంపిడిఓ డిప్యూటీ ఎంపిడిఓలు పొందూరు సింహాచలం దుంపల అప్పన్న క్షేత్రస్థాయిలో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 16న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుండగా, 18 నుంచి 20వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించనున్నట్లు ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు తెలిపారు. 21న నామినేషన్ల పరిశీలన, 22, 23 తేదీల్లో అభ్యంతరాలు, అప్పీళ్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టనున్నామన్నారు. 24వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, అనంతరం 29వ తేదీన పోలింగ్ నిర్వహించడంతో పాటు అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ప్రకటించనున్నట్లు ఎంపీడీఓ వివరించారు.

ఆరు కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ





అభ్యర్థులు తమ గ్రామ పంచాయతీలకు కేటాయించిన కేంద్రాల్లో నామినేషన్ పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. పిల్లలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ధర్మపురం, పిల్లలవలస, వి.ఆర్. గూడెం, పెనుబర్తి గ్రామాలకు సంబంధించిన నామినేషన్లు,పెనుబర్తి మండల పరిషత్ పాఠశాలలో దల్లవలస, పెనుబర్తి గ్రామాలకు, కింతలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కింతలి, కనిమెట్ట, మొదలవలస, బొడ్డేపల్లి, తోలాపి, అచ్చిపోలవలస గ్రామాల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. అదేవిధంగా పొందూరు ప్రభుత్వ పాఠశాలలో కొంచాడ, తండ్యాం, మలకాం, రాపాక, కోటిపల్లి, పొందూరు గ్రామాలకు సంబంధించిన నామినేషన్లు ,తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోకర్ణపల్లి, గోరింట, తుంగపేట, లైదాం, తాడివలస గ్రామాల అభ్యర్థులు ,లోలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల: కృష్ణాపురం, బురిడికంచరం, నందివాడ, కేశవదాసుపురం, బాణం, దల్లిపేట, లోలుగు గ్రామాలకు చెందిన అభ్యర్థులు నామపత్రాలు దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు.ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు తమకు కేటాయించిన నామినేషన్ కేంద్రాలను ముందుగానే తెలుసుకుని, నిర్ణీత గడువులో అవసరమైన పత్రాలతో నామినేషన్లు సమర్పించాలని ఎంపీడీఓ సూచించారు.ఈ కార్యక్రమంలో పొందూరు ఈ.ఓ పొన్నాడ జగదీష్ , తోలాపి పంచాయతీ కార్యదర్శి జనార్ధన ఎం.ఈ. ఓ 2 పట్నాన రాజారావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థులు గెలిచినా ..... ఫలితాలు తారుమారు

రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.

ముత్తుకూరు ,నవంబర్ 14(ప్రజా జ్యోతి) ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి గెలిచినా కూడా ఎన్నికల అధికారులతో పాటు అధికార పార్టీ నాయకులు ఫలితాలను తారుమారు చేశారని, దీనికి నిదర్శనంగా పొదలకూరు, ముత్తుకూరు మండలాలుగా చెప్పవచ్చని రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. శనివారంఆయన డమ్మాయి పాలెం గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రీ కౌంటింగ్ లో భారీ అక్రమాలు జరిగినాయి అని ఆరోపించారు. వైఎస్ఆర్సిపి ఏజెంట్లను బయటకు పంపి ఓట్లు కట్టల మార్చివేసి టిడిపి అభ్యర్థులను గెలిపించారని రాష్ట్ర మాజీ మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పరిపాలనలో దుష్ట సాంప్రదాయం వచ్చింది అన్నారు. నైతికంగా వైఎస్ఆర్సిపి గెలిచినప్పటికీ అక్రమ మార్గంలో టిడిపి తీసుకుందన్నారు. అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలిపెట్టమన్నారు. న్యాయస్థానంలో కేసులు వేసేందుకు అన్ని సిద్ధం చేశామని చట్టం ప్రశ్నిస్తే సమాధానం చెబుతారు కదా అంటూ రాష్ట్ర మాజీ మంత్రి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, వైకాపా ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



మూడు బడ్జెట్లు.. అవే హామీలు.. అమలెక్కడ?..

ఆరు గ్యారంటీల వైఫల్యాలపై రాహుల్‌కు హరీశ్‌రావు ప్రశ్నలు!

హైదరాబాద్ : కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం'పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణకు వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని పలు ప్రశ్నలు సంధించారు. రాష్ట్ర ఖజానా ఖర్చుతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ.. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం అమలవుతున్న పథకాలకు పొంతన లేదని ఆరోపించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ మూడేళ్లలో రూ.5 వేల కోట్ల లోపే కేటాయించారని ఆరోపించారు. విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తామని చెప్పి.. ఇప్పటివరకు ఒక్క శాతం కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించే 'అంబేద్కర్ అభయహస్తం' పథకాన్ని ప్రకటించారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 31 శాతం వాటా కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ రెండు హామీల అమలులోనూ ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని ఆరోపించారు. యూత్ డిక్లరేషన్‌లో భాగంగా 365 రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని కేటీఆర్ తెలిపారు. కానీ ఇప్పటివరకు 10 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆశించిన ప్రయోజనం అందలేదని విమర్శించారు. విద్యార్థులకు రూ.5 లక్షల 'విద్యా భరోసా కార్డు' ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. మైనారిటీ డిక్లరేషన్‌లో భాగంగా రూ.4 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే ఇప్పటివరకు రూ.వెయ్యి కోట్ల లోపే కేటాయించారని ఆరోపించారు. ఇలా ప్రతి వర్గానికి ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. 'అబద్ధాలు.. పచ్చి అబద్ధాలు.. వాటన్నింటికీ మించి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అభయహస్తం' అంటూ కేటీఆర్ తన పోస్టులో ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణకు కాంగ్రెస్ చేసిన ద్రోహం అంతులేనిదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తే సహించం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

తార్నాక : కాంగ్రెస్ నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్, రాహుల్ గాంధీ పర్యటనకు వ్యతిరేకంగా శాంతియుత నిరసనలకు పిలుపునిచ్చిన తనను, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు హౌస్ అరెస్టు చేయడాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. శనివారం ఉదయం ఆరు గంటల నుంచే తన నివాసం వద్ద పోలీసులు మోహరించి బయటకు వెళ్లకుండా అడ్డుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ సమ్మిట్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చే కార్యక్రమం కాదని, భారత అంతర్గత రాజకీయ అంశాలను విదేశీయులతో చర్చించేందుకే కాంగ్రెస్ ఈ సదస్సును నిర్వహిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ ప్రభుత్వంపై అంతర్జాతీయంగా తప్పుడు ప్రచారం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, రైతులకు రైతుబంధు, రైతుభరోసా అందడం లేదని ఆరోపించారు. హామీలపై రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ, యువమోర్చా కార్యకర్తలు నల్లజెండాలతో నిరసనలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. పోలీసుల నిర్బంధాలకు భయపడేది లేదని, హౌస్ అరెస్టులతో తమ ఉద్యమాన్ని అడ్డుకోలేరని రాంచందర్ రావు స్పష్టం చేశారు.

రాహుల్ గాంధీ నా స్కూటీ

ఎక్కడం మర్చిపోలేని అనుభూతి

మహిళా గిగ్ వర్కర్ ఫుల్ ఖుషి

హైదరాబాద్ : నగరంలో గిగ్ వర్కర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రతిపక్ష నేత, సీనియర్ లీడర్ రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. రాహుల్ గాంధీ ఓ అమ్మాయి స్కూటీపై ప్రయాణించారు. హైటెక్స్ ముందున్న ఇందిరాగాంధీ విగ్రహం నుంచి జయభేరి గ్రౌండ్ వరకు ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో తన స్కూటీపై రాహుల్ గాంధీ ప్రయాణించడం పట్ల గిగ్ వర్కర్ లలిత ఫుల్ ఖుషి అయ్యారు. "నేను ఈరోజు గిగ్ వర్కర్స్ ర్యాలీ ఉందని తెలుసుకుని ఇక్కడకు వచ్చా. నేను స్కూటీపై కూర్చున్న సమయంలో ఒకరు వచ్చి రాహుల్ గాంధీ మీ బైక్ ఎక్కుతారు అని చెప్పారు. రాహుల్ గాంధీని నా స్కూటీ మీద ఎక్కించుకుని డ్రైవ్ చేయడం మర్చిపోలేనిది. ఆయన నాతో చాలా బాగా మాట్లాడారు. అమ్మాయిల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిగ్ వర్కర్ల కోసం చేస్తున్న కార్యక్రమాలు బాగున్నాయి. నేను హాస్టల్‌లో ఉంటూ రాపిడో డ్రైవ్ చేస్తూ అదనపు ఆదాయం పొందుతున్నా. మాది కర్నూలు జిల్లా.. మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చాను. మహిళలకు ఇంకా భద్రత కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి." అని లలిత తన అనుభవాలను పంచుకున్నారు. ఇక ఈ ర్యాలీ అనంతరం రాహుల్ గాంధీ జయభేరి గ్రౌండ్‌లోని ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరయ్యారు.

దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే..

మాజీ మంత్రి దానం

హైదరాబాద్ : నేటి బాలలే రేపటి పౌరులని ఆనాటి దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అన్నారని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆయన రాజ్ భవన్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు ఆయన సైకిలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా తాను అండగా నిలబడతానని అన్నారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఆలయాల్లో కనీస వసతులు

కల్పించడంలో ప్రభుత్వం విఫలం.

.....భాగ్యనగర ఉత్సవ సమితి కార్యదర్శి పల్లపు గోవర్ధన్

హైదరాబాద్ : హిందు ఆలయాల్లో కనీస వసతులు కల్పించడంలో ప్రభుత్వం రోజురోజుకు విఫలం చెందుతుందని భాగ్యనగర ఉత్సవ సమితి కార్యదర్శి, ఖైరతాబాద్ నియోజకవర్గ సీనియర్ నేత పల్లపు గోవర్ధన్ విమర్శించారు. ఫిలింనగర్ లోని పర్వతాంజనేయ స్వామి ఆలయంలో ఆయన పిలుపునిచ్చిన శ్రమదానం కార్యక్రమానికి స్థానికులు పెద్ద సంఖ్యలో స్పందించారు. సుమారు 500 మంది కార్యకర్తలతో కలిసి ఆయన ఆలయంతో పాటు ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాము ఆలయంలో శ్రమదానం చేస్తామని పిలుపునివ్వడంతో హుటాహుటిన జిహెచ్ఎంసి అధికారులు స్పందించి పారిశుధ్య సిబ్బందిని ఇక్కడికి పంపించారని, అంటే ఎవరైనా ప్రశ్నిస్తేనే స్పందిస్తారా అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

ముదిరాజులకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి

-తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ డిమాండ్

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి ముదిరాజ్ సామాజిక వర్గం ముఖ్య పాత్ర పోషించిందని వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తాచ్చరం చేయడం ఎంత మాత్రం సబబు కాదని తెలంగాణ మన ముదిరాజ్ సభ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమాజిగూడ,ప్రెస్ క్లబ్ లో సత్తయ్య ముదిరాజ్, పండుగ బాలు ముదిరాజ్, ఎర్రబోయిన ఉష,నీలం శ్వేత బాలు,తదితర ముదిరాజ్ నాయకులు పాల్గొని మాట్లాడారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీజేపీ సన్నద్ధం

ప్రజల్లోకి వెళ్లండి. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధిని వివరించండి

కార్యకర్తలకు రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ దిశానిర్దేశం



బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) రానున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తనదైన ముద్ర వేయాలని, పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ పిలుపునిచ్చారు. బాపట్ల పట్టణంలోని ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల దిశానిర్దేశం చేశారు.పార్టీ బలోపేతమే లక్ష్యంగా నిత్యం ప్రజల్లో ఉండాలని, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అందిస్తున్న సహకారం, అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు.రాజకీయాలకు ఎన్నికల సమయంలోనే పరిమితం కాకుండా నిరంతరం ప్రజలతో మమేకమవుతూ పార్టీ పట్ల విశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు. ఇప్పటికే విజయం సాధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ ప్రతిష్ఠను మరింత పెంచాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బాపట్ల మున్సిపాలిటీతో పాటు పంచాయతీల్లోనూ బీజేపీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని మాధవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, రాష్ట్ర సంఘటన మంత్రి ఎన్ మధుకర్చి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోస్టల్ జోనల్ ఇంచార్జ్ నాబోతు రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు మువ్వల వెంకటరమణారావు, మాజీ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

చింతకొమ్మ దిన్నెలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి 14/11/26చింతకొమ్మ దిన్నె: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా శనివారం చింతకొమ్మ దిన్నె శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో వారోత్సవాలను ప్రారంభించారు. తొలుత భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో కులాయిబాబు, ఈవోపీఆర్డీ శర్వాణి వారోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి గాడిచర్ల హరిసర్వోత్తమరావు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడిగా చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని, గ్రంథాలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని తెలిపారు.ఈవోపీఆర్డీ శర్వాణి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, దేవాలయాలతో సమానమని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత, వృద్ధులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 15న పుస్తక ప్రదర్శన, 16న ఇతర కార్యక్రమాలు, 17న 6, 7 తరగతుల విద్యార్థులకు మండలస్థాయి చిత్రలేఖన పోటీలు, 18న 8, 9 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి తెలిపారు. 19న మహిళా దినోత్సవం, 20న ముగింపు కార్యక్రమం నిర్వహించి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఈవోపీఆర్డీ, గ్రంథాలయ అధికారి, పాఠకులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ శిక్షణా శిబిరంలో బాపట్ల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులు, ఎన్‌సీసీ అధికారిని అభినందించిన కలెక్టర్



బాపట్ల నవంబర్ 14 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)జూనియర్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్రాష్ట్ర శిక్షణా శిబిరంలో బాపట్ల మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ వాసుదేవ అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినితో పాటు వారికి నాయకత్వం వహించిన పాఠశాల ఎన్‌సీసీ అధికారి కత్తి శ్రీనివాసరావును కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ నారాయణభట్టు ఆధ్వర్యంలో విద్యార్థిని, ఎన్‌సీసీ అధికారి కత్తి శ్రీనివాసరావుకు శాలువాలు కప్పి జ్ఞాపికలతో సత్కరించడంతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. విద్యార్థులు చదువుతోపాటు సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతర్రాష్ట్ర శిక్షణా శిబిరంలో విద్యార్థులు ప్రతిభ చాటడం బాపట్లకు గర్వకారణమని, ఇందుకు కృషి చేసిన ఎన్‌సీసీ అధికారి కత్తి శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించిన జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ నారాయణభట్టు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

చిప్పగిరి టీడీపీ సర్పంచ్ అభ్యర్థిగా ఎల్లంకి రజిని ఎంపిక

గతంలో ఎంపీటీసీగా సేవలు.. అనుభవానికి ప్రాధాన్యమిచ్చిన టీడీపీ అధిష్ఠానం



చిప్పగిరి నవంబర్ 14 (ప్రజా జ్యోతి): చిప్పగిరి గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎల్లంకి రజిని ఎంపికయ్యారు. గతంలో ఎంపీటీసీగా పనిచేసిన ఆమెకు గ్రామ సమస్యలపై అవగాహన ఉండటంతో పాటు ప్రజలకు సేవలందించిన అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో ఆమెకు సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తూ టీడీపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఎంపీటీసీగా పనిచేసిన సమయంలో ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాల్లో ఆమెకు అనుభవం ఉంది. గ్రామస్థాయి పాలనపై అవగాహన కలిగిన నాయకురాలిగా ఆమెకు అవకాశం లభించడంపై స్థానికంగా చర్చ జరుగుతోంది. సర్పంచ్‌గా ఎన్నికైతే గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేస్తారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో తాగునీటి సమస్యల పరిష్కారం, అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటంతో పాటు గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆశిస్తున్నారు. గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవాన్ని ఉపయోగించుకొని గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా సేవలందించాలని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా ఎల్లంకి రజిని ఎంపికతో చిప్పగిరి గ్రామ పంచాయతీ ఎన్నికలపై స్థానికంగా ఆసక్తి నెలకొంది.

వైకుంఠం జితేంద్ర కుమారుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ ఏరూరు మీనాక్షినాయుడు



చిప్పగిరి నవంబర్ 14 (ప్రజా జ్యోతి): వైకుంఠం జితేంద్ర కుమారుడి జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకలకు చిప్పగిరి ఎంపీపీ ఏరూరు మీనాక్షినాయుడు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఎదగాలని ఆకాంక్షించారు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలు సందడిగా సాగాయి. చిన్నారి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని నాయకులు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సొసైటీ చైర్మన్ కొండా రామాంజనేయులు, దేవక్క గారి జయన్న, కొత్తకోట అశోక్‌తో , యాపమాను మల్లయ్య, పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తల రాకతో వేడుకల ప్రాంగణంలో సందడి నెలకొంది.

పూల వర్షంతో పర్వత ప్రసాద్, సత్యవేణికి ఘన స్వాగతం!

శంఖవరం ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన



శంఖవరం, నవంబర్ 14 (ప్రజాజ్యోతిన్యూస్): శంఖవరం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇందులో భాగంగా గ్రామంలోని కొత్తెంవారి వీధిలో ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత ప్రసాద్, కూటమి సర్పంచ్ అభ్యర్థి పర్వత సత్యవేణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీధిలోకి చేరుకున్న వారికి గ్రామ ప్రజలు పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్వత ప్రసాద్, పర్వత సత్యవేణి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ తమకు మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు ప్రకటించారు. పూల వర్షంతో ఘన స్వాగతం పలకడంతో ప్రచార ప్రాంతంలో సందడి నెలకొంది. కొత్తెంవారి వీధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం ఉత్సాహభరితంగా సాగింది.

ప్యాపిలి: ఎన్నికల వేళ వైసీపీలో చేరికలు



(ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 14 ప్యాపిలి: స్థానిక ఎన్నికల వేళ ప్యాపిలి మండలం హనుమంతరాయపల్లెకు చెందిన టీడీపీ నీ వదిలి వైసీపీ కండువా కప్పుకొని పది కుటుంబాలు చేరారు డోన్ నియోజకవర్గ వైసీపీ యువనేత బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి సమక్షంలో వారు పార్టీ కండువాలు కప్పుకున్నారు. గుడిపాడుకు చెందిన వైసీపీ నాయకులు రాగుల చిన్న పుల్లారెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకటరామిరెడ్డి బరెడ్డి పుల్లారెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బిజినెస్

ప్యాసింజర్ వాహన విక్రయాల్లో సరికొత్త రికార్డు



పండుగ సీజన్ డిమాండ్ కలిసిరావడంతో దేశీయ ప్యాసింజర్ వాహనాల డిస్పాచ్ (డీలర్లకు సరఫరా) అక్టోబర్‌లో రికార్డు స్థాయికి చేరుకుంది. వార్షిక ప్రాతిపదికన 12.4% వృద్ధి సాధించి 5.19 లక్షల యూనిట్ల పంపిణీ జరిగిందని భారత ఆటోమొబైల్ తయారీదారుల సమాఖ్య (సియామ్) శుక్రవారం వెల్లడించింది. గతేడాది ఇదే నెలలో ఈ సంఖ్య 4.62 లక్షల యూనిట్లుగా ఉంది. నవంబర్ తొలి వారంలో ధనత్రయోదశి, దీపావళి పండుగలు రావడంతో ఆటో కంపెనీలు డీలర్లకు భారీగా వాహనాలను సరఫరా చేశాయి. ద్విచక్ర వాహనాల సరఫరా 22.20 లక్షల యూనిట్ల నుంచి 16.1% పెరిగి 25.78 లక్షల యూనిట్లకు చేరింది. ఇందులో స్కూటర్ల విక్రయాలు ఏకంగా 31.6% ఎగబాకి 10.97 లక్షల యూనిట్లుగా నమోదవగా, మోటార్ సైకిళ్ల విక్రయాలు 6.6% వృద్ధితో 14.23 లక్షల యూనిట్లకు చేరాయి. త్రిచక్ర వాహన విభాగం 25.7% వృద్ధితో 1.03 లక్షల యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. గతేడాది ఇదే నెలలో 82,190 యూనిట్ల డిస్పాచ్‌లు జరిగాయి. మొత్తం వాహనాలు, ఎగుమతులు: అక్టోబర్‌లో మొత్తం దేశీయ వాహన సరఫరా 15.7% వృద్ధితో 31.26 లక్షల యూనిట్లకు చేరింది. వాహన ఉత్పత్తి 28.6% పెరిగి 36.19 లక్షల యూనిట్లుగా నమోదైంది. ఎగుమతులు 26% ఎగబాకి 6.82 లక్షల యూనిట్లకు చేరాయి. మొత్తం వాహన ఎగుమతుల్లో కార్ల ఎగుమతులు 21.8% వృద్ధితో 83,716 యూనిట్లు, టూ--వీలర్ ఎగుమతులు 26.5% వృద్ధితో 5.44 లక్షల యూనిట్లుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్--అక్టోబర్ మధ్య కాలంలో దేశీయ ప్యాసింజర్ వాహన సరఫరా 30.83 లక్షల యూనిట్లకు చేరుకుంది. 2025 ఇదే కాలంలో 24.56 లక్షల డిస్పాచ్‌లు జరిగాయి. ద్విచక్ర వాహనాల సరఫరా 1.25 కోట్ల యూనిట్ల నుంచి 1.47 కోట్ల యూనిట్లకు పెరిగింది. మొత్తం దేశీయ, ఎగుమతి, ఉత్పత్తి గణాంకాల్లో బీఎండబ్ల్యూ, మెర్సిడెస్, జేఎల్ఆర్, వోల్వో ఆటో వివరాలు లేవు. టాటా మోటార్స్ విక్రయాలను కేవలం మొత్తం ప్యాసింజర్ వాహనాల డేటాలో మాత్రమే కలిపారు. "అక్టోబర్‌లో ప్యాసింజర్ వాహన విభాగం అత్యుత్తమ పనితీరు కనబరించింది. నెలవారీగా విక్రయాల్లో తొలిసారిగా 5 లక్షల యూనిట్ల కీలక మైలురాయిని అధిగమించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రుణ లభ్యత మెరుగుపడటం, పాత వాహనాల మారి?పడి (రీప్లేస్‌మెంట్) డిమాండ్ ద్విచక్ర వాహన అమ్మకాలకు దన్నుగా నిలుస్తున్నాయి. చివరి మైలు రవాణా అవసరాలు, వేగవంతమైన విద్యుదీకరణ త్రిచక్ర వాహన విభాగాన్ని నడిపిస్తున్నాయి" సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మీనన్ తెలిపారు. కంపెనీల నుంచి డీలర్లకు వెళ్లే వాహనాలను 'సియామ్' లెక్కిస్తుంది. వినియోగదారులు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకునే రిటైల్ విక్రయాలను 'ఫాడా' ప్రకటిస్తుంది. ఫాడా నివేదిక ప్రకారం అక్టోబర్‌లో రిటైల్ విక్రయాలు 23.8% తగ్గి 31.72 లక్షల యూనిట్లకు పరిమితమయ్యాయి. గతేడాది నవరాత్రి, దీపావళి పండుగలు రెండూ అక్టోబర్‌లోనే రావడం, జీఎస్టీ రేట్ల క్రమబద్ధీకరణ తర్వాత అప్పట్లో భారీగా కొనుగోళ్లు జరగడం వల్ల బేస్ ఎక్కువగా ఉంది. ఈ ఏడాది దీపావళి నవంబర్‌కు మారడంతో అక్టోబర్ రిటైల్ రిజి?రస్ట్రేషన్లు తగ్గినట్లు కనిపిస్తున్నా, పండుగ డిమాండ్ కోసం కంపెనీలు డీలర్లకు భారీగా డిస్పాచ్ చేయడంతో 'సియామ్' టోకు గణాంకాలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి.

టాటా బోర్డురూమ్‌లో మరోసారి విభేదాలు

బోర్డు సమావేశాల రికార్డింగ్ విషయంలో అభ్యంతరాలు



భారతీయ కార్పొరేట్ దిగ్గజం టాటా గ్రూప్‌లో పాలనా వ్యవహారాలు, బోర్డు నిర్ణయాల పారదర్శకత మరోసారి చర్చనీయాంశంగా మారాయి. టాటా సన్స్ చైర్మన్ నోయల్ టాటా చేసిన అభ్యర్థనను సంస్థ తిరస్కరించినట్లు కథనాలొస్తున్నాయి. టాటా గ్రూప్ వంటి అంతర్జాతీయ వ్యాపార సామ్రాజ్యంలో బోర్డు సమావేశాల నిర్వహణ, కీలక నిర్ణయాల నమోదు, డైరెక్టర్ల మధ్య సమాచార మార్పిడి ఎంత ప్రాధాన్యమైనవో ఈ పరిణామం మరోసారి స్పష్టం చేస్తోంది. ఈ వ్యవహారం కంపెనీ బోర్డు సమావేశాల్లో చర్చించే అంశాలు వ్యూహాత్మక వ్యాపార నిర్ణయాలకు సంబంధించింది కావడంతో వాటి రికార్డింగ్ విషయంలో గోప్యత కీలకంగా మారుతుంది.

ఏం జరిగిందంటే..

2026 సెప్టెంబర్ 17న జరిగిన టాటా సన్స్ బోర్డు సమావేశమే ఈ వివాదానికి మూలం. ఈ సమావేశంలో ఎన్.చంద్రశేఖరన్‌ను మరో ఐదేళ్ల కాలానికి ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా తిరిగి నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. 2017 నుంచి టాటా గ్రూప్ నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న చంద్రశేఖరన్‌కు రెండో విడత పదవీకాలం కల్పించే ఈ నిర్ణయాన్ని నోయల్ టాటా వ్యతిరేకించారు. బోర్డులో ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించిన ఏకైక డైరెక్టర్ ఆయనే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో సమావేశంలో అసలు ఏం చర్చ జరిగింది? పునర్నియామక ప్రతిపాదన ఏ విధంగా బోర్డు ముందుకు వచ్చింది? తన అభ్యంతరాలను సమావేశంలో ఎలా పరిగణించారు? వంటి అంశాలపై స్పష్టత కోసం నోయల్ టాటా పలుమార్లు సంస్థను సంప్రదించారు. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 30, అక్టోబర్ 8, అక్టోబర్ 26 తేదీల్లో లేఖల ద్వారా సమావేశానికి సంబంధించిన ఆడియో, వీడియో రికార్డింగులను అందించాలని కోరారు. అక్టోబర్ 26న పంపిన లేఖలో పునర్నియామక నిర్ణయం తీసుకున్న విధానంపైనా ఆయన అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

టాటా సన్స్ సమాధానం

నోయల్ అభ్యర్థనకు టాటా సన్స్ కంపెనీ సెక్రటరీ సుప్రకాశ్ ముఖోపాధ్యాయ నవంబర్ 9న రాతపూర్వకంగా స్పందించారు. వ్యక్తిగతంగా హాజరై నిర్వహించే బోర్డు సమావేశాల ఆడియో, వీడియో రికార్డింగులను డైరెక్టర్లకు అందించే విధానం సంస్థలో గతంలో లేదని స్పష్టం చేశారు. ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది డైరెక్టర్లు ఆన్‌లైన్ ద్వారా సమావేశానికి హాజరైనప్పుడు వీడియో రికార్డింగ్ తప్పనిసరి అవుతుందని, ప్రత్యక్ష సమావేశాల విషయంలో అలాంటి నిబంధన లేదని సంస్థ వివరించింది. అంతేకాకుండా, సెప్టెంబర్ 17 సమావేశానికి సంబంధించిన ముసాయిదా మినిట్స్‌ను అక్టోబర్ 1న బోర్డు యాప్‌లో అప్‌లోడ్ చేసినట్లు తెలిపింది. డైరెక్టర్ల సూచనలను పరిశీలించి మార్పులు చేసినట్లు పేర్కొంది. చంద్రశేఖరన్ పునర్నియామకానికి సంబంధించిన తీర్మానాన్ని కంపెనీ చట్టంలోని సెక్షన్ 117 ప్రకారం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కు సమర్పించినట్లు కూడా వెల్లడించింది.

అసలు విభేదం ఏమిటి?

టాటా సన్స్ స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ కావాలా వద్దా అన్నది ప్రధాన అంశం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ఐపీఓ లిస్టింగ్ అవసరమయ్యే పరిస్థితిని చంద్రశేఖరన్ ప్రస్తావిస్తుండగా, లిస్టింగ్‌ను నివారించేందుకు తగిన చర్యలు తీసుకోలేదన్నది నోయల్ టాటా అభిప్రాయంగా వార్తా కథనాలు వెల్లడించాయి. చంద్రశేఖరన్ నాయకత్వంలో చేపట్టిన డిజిటల్ వ్యాపారాలు, ఎయిరిండియా, ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల పనితీరుపైనా నోయల్ టాటా ప్రశ్నలు లేవనెత్తినట్లు తెలుస్తోంది.

టైమ్‌కు ఫ్లాట్‌లు అప్పగించని బిల్డర్లపై రెరా కొరడా..

10.85 శాతం వడ్డీతో కట్టిన మొత్తం చెల్లించాలని ఆదేశం!



ఇళ్ల కొనుగోలుదారులు, పెట్టుబడిదారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని నాలుగు రియల్ ఎస్టేట్ సంస్థలపై తెలంగాణ రియల్ ఎస్టేట్ నియంత్రణ సంస్థ (టీజీ-రేరా) చర్యలు చేపట్టింది. ఇద్దరు బిల్డర్లు బాధితులకు మొత్తం రూ.60.22 లక్షలు 10.85 శాతం వార్షిక వడ్డీతో తిరిగి చెల్లించాలని ఆదేశించింది. మరో సంస్థకు రూ.20.05 లక్షల జరిమానా విధించింది. నాలుగో సంస్థపై జరిమానా ప్రక్రియ ప్రారంభించింది. నవంబర్ 10న జారీ చేసిన నాలుగు వేర్వేరు ఉత్తర్వుల్లో ఈ నిర్ణయాలు వెల్లడించింది. భువన్ తేజా ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన హ్యాపీ హోమ్స్ ఫేజ్-2 ప్రాజెక్టులో వినుకొండ రవి 2021 అక్టోబరులో ఫ్లాట్ కొనుగోలుకు ఒప్పందం చేసుకున్నారు. ఫ్లాట్ ధర రూ.20.79 లక్షలుగా నిర్ణయించారు. 36 నెలల్లో నిర్మాణం పూర్తి చేసి అప్పగిస్తామని, అదనంగా ఆరు నెలల గడువు ఉంటుందని సంస్థ హామీ ఇచ్చింది. కొవిడ్ కారణంగా జాప్యం జరుగుతోందంటూ ఫేజ్-1లో మరో ఫ్లాట్ తీసుకోవాలని సంస్థ సూచించింది. ఇందుకోసం అదనంగా రూ.1.43 లక్షలు వసూలు చేసింది. మొత్తంగా రూ.22.22 లక్షలు తీసుకున్నా నిర్మాణం ప్రారంభించలేదు. ఫ్లాట్‌నూ అప్పగించలేదు. ఈ ప్రాజెక్టుకు రేరా నమోదు, అవసరమైన అనుమతులు లేవని గుర్తించిన సంస్థ.. కొనుగోలుదారుడికి మొత్తం సొమ్మును 10.85 శాతం వార్షిక వడ్డీతో తిరిగి చెల్లించాలని ఆదేశించింది. జయత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వెస్ట్రన్ వేవ్స్ ప్రాజెక్టులో ముగ్గురు పెట్టుబడిదారులు రూ.38 లక్షలు చెల్లించారు. నానక్‌రామ్‌గూడలోని ఈ ప్రాజెక్టులో 500 చదరపు అడుగుల నిర్మిత విస్తీర్ణం ఉన్న సెమీ ఫినిష్డ్ వాణిజ్య యూనిట్‌తో పాటు 11.5 చదరపు గజాల అవిభాజ్య భూమి వాటాను అందిస్తామని సంస్థ ఒప్పందం చేసుకుంది. 2024 డిసెంబరులోగా స్వాధీనం చేస్తామని హామీ ఇచ్చినా ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టుకు కూడా రేరా నమోదు లేదని అధికారులు గుర్తించారు. గతంలో ఇదే సంస్థ, ప్రాజెక్టుపై వచ్చిన మరో ఫిర్యాదులో రూ.5 లక్షల జరిమానాతో పాటు డబ్బు వాపసు చేయాలని ఆదేశించిన విషయాన్ని ప్రస్తావించారు. తాజాగా ముగ్గురు పెట్టుబడిదారులకు రూ.38 లక్షలను 10.85 శాతం వార్షిక వడ్డీతో తిరిగి చెల్లించాలని ఆదేశించారు. మోదీ బిల్డర్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన కీసర మండలం రాంపల్లి దాయరాలోని గోల్డెన్ కౌంటీ ప్రాజెక్టుపై విల్లాల యజమానులు, వారి సంఘం ఫిర్యాదు చేశారు. విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీ పేరుతో క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్, జిమ్, క్రీడా సదుపాయాలు, పార్కులు కల్పిస్తామని ప్రచారం చేసినా.. 2021లోనే నివాసాలు ప్రారంభమైనప్పటికీ చాలా సదుపాయాలు అసంపూర్తిగా ఉన్నాయని ఆరోపించారు. 2019 నుంచి 2023 మధ్య ఒక్కొక్కరి నుంచి క్లబ్‌హౌస్, ఇతర వసతుల కోసం రూ.5 లక్షలు వసూలు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు హెచ్ఎండీఏ అనుమతి, రేరా నమోదు ప్లాట్ల అభివృద్ధి కోసం మాత్రమే తీసుకున్నారని.. కానీ సంస్థ విల్లాల ప్రాజెక్టుగా ప్రచారం చేసిందని టీజీ-రేరా

స్పోర్ట్స్

ఫైనల్లో సెంచరీతో చెలరేగిన పాక్ ఓపెనర్..
యువ భారత్ ముందు కొండంత లక్ష్యం

అండర్-19 ఆసియా కప్ ఫైనల్లో భారత్ ముందు 338 పరుగుల టార్గెట్

పాకిస్థాన్ ఓపెనర్ ఉస్మాన్ ఖాన్ అద్భుత సెంచరీ

చివర్లో రాణించిన భారత బౌలర్లు.. 6 ఓవర్లలో 6 వికెట్లు

కవ్య పటేల్‌కు నాలుగు, సి.వెంకటకు మూడు వికెట్లు

భారత్‌కు గ్రూప్ స్టేజ్ ఓటమికి ప్రతీకారం తీర్చుకునే అవకాశం



అండర్-19 ఆసియా కప్ 2026 ఫైనల్‌లో పాకిస్థాన్ జట్టు, భారత యువ జట్టు ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. ఒమన్‌లో జరుగుతున్న ఈ టైటిల్ పోరులో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్, నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 337 పరుగుల భారీ స్కోరు సాధించింది. దీంతో కప్ గెలవాలంటే భారత్ 338 పరుగులు చేయాలి. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ ఉస్మాన్ ఖాన్ (107) అద్భుత సెంచరీతో జట్టుకు బలమైన పునాది వేశాడు. అతనికి తోడుగా అబ్దుల్ ఖాదిర్ (54 బంతుల్లో 80), కెప్టెన్ ఫర్హాన్ యూసఫ్ (60 బంతుల్లో 63) మెరుపు ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. ఒక దశలో పాక్ స్కోరు 350 దాటేలా కనిపించింది. అయితే, చివరి ఓవర్లలో భారత బౌలర్లు పుంజుకున్నారు. ముఖ్యంగా ఆఖరి ఆరు ఓవర్లలో ఏకంగా ఆరు వికెట్లు పడగొట్టి పాకిస్థాన్‌ను కట్టడి చేశారు. భారత బౌలర్లలో కవ్య పటేల్ నాలుగు వికెట్లు తీయగా, సి. వెంకట మూడు వికెట్లతో రాణించాడు. గ్రూప్ స్టేజ్‌లో పాకిస్థాన్ చేతిలో ఎదురైన ఓటమికి బదులు తీర్చుకోవడంతో పాటు ఆసియా కప్ టైటిల్‌ను కైవసం చేసుకోవాలంటే భారత బ్యాటర్లు అసాధారణ పోరాట పటిమ కనబరచాల్సి ఉంటుంది.

వైభవ్ సూర్యవంశీ మరో సంచలనం..

15 ఏళ్లకే కెప్టెన్‌గా ప్రపంచ రికార్డు




భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మరో అరుదైన ఘనత సాధించాడు. పురుషుల టీ20 క్రికెట్ చరిత్రలో ఓ జట్టుకు కెప్టెన్సీ వహించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. శనివారం ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో సౌరాష్ట్రతో జరిగిన 2026-27 సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో బీహార్ జట్టుకు నాయకత్వం వహించాడు. ప్రస్తుతం వైభవ్ వయసు 15 ఏళ్ల 232 రోజులు మాత్రమే. ఇప్పటివరకు ఈ రికార్డు క్రొయేషియాకు చెందిన జాక్ వుకుసిచ్ పేరిట ఉండేది. అతడు 17 ఏళ్ల 311 రోజుల వయసులో తన జాతీయ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పుడు సూర్యవంశీ ఆ రికార్డును అధిగమించాడు. దీంతో పురుషుల టీ20ల్లో జట్టును నడిపించిన అత్యంత చిన్న వయస్కుడిగా చరిత్రకెక్కాడు. బీహార్ కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లో సూర్యవంశీ బ్యాటింగ్‌లో మాత్రం పెద్దగా రాణించలేకపోయాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బీహార్ తరఫున 12 బంతుల్లో 18 పరుగులు చేశాడు. ఎడమచేతి వాటం పేసర్ చేతన్ సకారియా బౌలింగ్‌లో క్యాచ్ అండ్ బౌల్డ్‌గా వెనుదిరిగాడు. ఈ టోర్నీలో బీహార్ తరఫున సూర్యవంశీ ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం లేదు. సౌరాష్ట్రతో మ్యాచ్ తర్వాత మరో మ్యాచ్ ఆడగానే దోహాలో జరగనున్న ఏసీసీ రైజింగ్ స్టార్స్ ఎమర్జింగ్ టోర్నీ కోసం భారత్-ఏ జట్టుతో చేరనున్నాడు. నవంబర్ 19 నుంచి ప్రారంభమయ్యే ఈ పోటీలు 50 ఓవర్ల ఫార్మాట్‌లో జరగనున్నాయి. ఇటీవల న్యూజిలాండ్ పర్యటనలో భారత్ తరఫున రెండు టీ20లు ఆడిన సూర్యవంశీ.. ఓ మ్యాచ్‌లో అభిషేక్ శర్మతో కలిసి తొలి వికెట్‌కు కేవలం 7.1 ఓవర్లలోనే 133 పరుగులు జోడించాడు. ఈ క్రమంలో 19 బంతుల్లో 45 పరుగులు చేశాడు. ఆ సిరీస్‌ను భారత్ 3-2తో గెలుచుకుంది. బీహార్ తరఫున సూర్యవంశీకి ఇది ఎనిమిదో టీ20 మ్యాచ్ కాగా, ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడిన 23 మ్యాచ్‌లతో కలిపి మొత్తం 44వ టీ20 మ్యాచ్. గతేడాది నవంబరులో భారత్-ఏ తరఫున యూఏఈపై 42 బంతుల్లో 144 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. టీ20ల్లో అత్యంత వేగంగా సెంచరీలు చేసిన భారత బ్యాటర్ల జాబితాలో సంయుక్తంగా మూడో స్థానంలో నిలిచాడు.

మైదానంలో ఘోరం..

ప్రత్యర్థి ఆటగాడి ప్రాణం తీసిన ఘటనలో గోల్‌కీపర్‌పై 12 మ్యాచ్‌ల నిషేధం



ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన ప్రమాదకర ఘటన ఓ ఆటగాడి ప్రాణం తీసింది. ఈ ఘటనకు కారణమైన గోల్‌కీపర్‌పై స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య కఠిన చర్యలు తీసుకుంది. ఎఫ్‌సీ అండోరా గోల్‌కీపర్ జీసస్ ఓవోనోపై 12 మ్యాచ్‌ల నిషేధం విధించింది. గోల్‌కీపర్ జీసస్ ఓవోనోను ఢీకొన్న ఘటనలో టెనెరిఫే జట్టు ఫార్వర్డ్ జీసస్ డి మిగ్వెల్ తీవ్రంగా గాయపడి మరణించాడు. నవంబర్ 2న స్పెయిన్ రెండో డివిజన్ లీగ్‌లో అండోరా, టెనెరిఫే జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆట చివరి దశలో డి మిగ్వెల్‌ను ఓవోనో బలంగా ఢీకొట్టడంతో రిఫరీ అతడికి రెడ్‌కార్డు చూపించాడు. మరుసటి రోజు 30 ఏళ్ల డి మిగ్వెల్ మరణించాడు. రిఫరీ నివేదికను పరిశీలించిన క్రమశిక్షణ కమిటీ.. ప్రత్యర్థి ఛాతీపై కాలితో అతిగా బల ప్రయోగం చేస్తూ కొట్టినందుకే ఓవోనోకు రెడ్‌కార్డు ఇచ్చినట్లు పేర్కొంది. ఘటన తీవ్రత, దాని విషాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని గరిష్ఠంగా 12 మ్యాచ్‌ల నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది. ఈ ఘటనతో నిలిచిపోయిన మ్యాచ్‌ను తిరిగి నిర్వహించకూడదని కూడా సమాఖ్య నిర్ణయించింది. మ్యాచ్ ఆగిపోయే సమయానికి ఇరు జట్లు 2-2తో సమంగా ఉన్నాయి. మిగిలిన ఆటను కొనసాగించకుండా అదే స్కోరును ఖరారు చేయడం విషాద ఘటన నేపథ్యంలో గౌరవప్రదమైన నిర్ణయమని సమాఖ్య పేర్కొంది. ఘటన తర్వాత రోజులు తన జీవితంలో అత్యంత కఠినమైనవని, డి మిగ్వెల్ మరణం తనకు తీవ్ర వేదన కలిగించిందని ఓవోనో స్పందించాడు. ప్రస్తుతం అతడు కుటుంబ సభ్యులతో ఉంటున్నట్లు అండోరా కోచ్ కార్లెస్ మాన్సో తెలిపారు. మళ్లీ ఆటలోకి రావాలా? ఎప్పుడు రావాలి? అన్నది ఓవోనోనే నిర్ణయించుకుంటాడని, క్లబ్ నుంచి ఎలాంటి ఒత్తిడి ఉండదని స్పష్టం చేశారు. అతడికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు.



సంక్రాంతి బరిలో శర్వానంద్ 'జార్జ్ క్రిష్'..

మొదలైన డబ్బింగ్ పనులు, రిలీజ్ ఎప్పుడంటే?

టాలీవుడ్‌లో తనదైన కామెడీ టైమింగ్, విభిన్నమైన కథాంశాలతో ప్రేక్షకులను అలరించిన దర్శకుడు శ్రీను వైట్ల మరోసారి తన మార్క్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా ఆయన తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'జార్జ్ క్రిష్'. ఈ సినిమాలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొనగా.. తాజాగా చిత్ర బృందం మరో కీలక అప్‌డేట్‌ను వెల్లడించింది. 'జార్జ్ క్రిష్' సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇందుకోసం చిత్రీకరణ పనులను వేగంగా పూర్తి చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి డబ్బింగ్ పనులు ప్రారంభమైనట్లు చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది. దీంతో సినిమా నిర్మాణ కార్యక్రమాలు చివరి దశకు చేరుకుంటున్నాయని తెలుస్తోంది. సాధారణంగా షూటింగ్ పూర్తయిన తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులు వేగవంతం చేస్తుంటారు. ఇప్పుడు 'జార్జ్ క్రిష్' డబ్బింగ్ పనులు కూడా ప్రారంభం కావడంతో సంక్రాంతి విడుదలకు చిత్ర యూనిట్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు అర్థమవుతోంది. శ్రీను వైట్ల తనదైన కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్ర బృందం చెబుతోంది. ఈ సినిమాలో శర్వానంద్ రెండు విభిన్నమైన షేడ్స్‌లో కనిపించనున్నట్లు సమాచారం.



'ఛావా' రికార్డు బద్దలు

కేవలం 9 రోజుల్లో రూ. 1100 కోట్ల క్లబ్‌లో 'రామాయణం'!



దర్శకుడు నితేష్ తివారీ తెరకెక్కించిన పౌరాణిక చిత్రం 'రామాయణం: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలతో దూసుకుపోతోంది. విడుదలైన కేవలం తొమ్మిది రోజుల్లోనే ఈ భారీ బడ్జెట్ చిత్రం విక్కీ కౌశల్ నటించిన 'ఛావా' సినిమా లైఫ్‌టైమ్ ఇండియా నెట్ కలెక్షన్ల రికార్డును బద్దలు కొట్టింది. తొమ్మిదో రోజు దేశవ్యాప్తంగా రూ. 47.85 కోట్ల నెట్ కలెక్షన్లను రాబట్టడంతో, భారతదేశంలో ఈ సినిమా మొత్తం నెట్ వసూళ్లు రూ. 612.45 కోట్లకు చేరాయి. ఇదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా గ్రాస్ వసూళ్లు రూ. 1,100 కోట్లను దాటాయి. ప్రస్తుతం ఈ సినిమా భారతదేశపు గ్రాస్ కలెక్షన్లు రూ. 732.20 కోట్లకు, ఓవర్సీస్ గ్రాస్ కలెక్షన్లు రూ. 378.50 కోట్లకు చేరుకున్నాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా 'రామాయణం' మొత్తం గ్రాస్ వసూళ్లు రూ. 1,110.70 కోట్లకు చేరాయి. ఈ చిత్రం ఇంతకు ముందే షారుఖ్ ఖాన్ 'పఠాన్' (రూ. 544.28 కోట్లు), రణ్‌బీర్ కపూర్ 'యానిమల్' (రూ. 556.36 కోట్లు) సినిమాల లైఫ్‌టైమ్ వసూళ్ల రికార్డులను కూడా వెనక్కి నెట్టింది. వాల్మీకి మహర్షి రామాయణం ఆధారంగా రెండు భాగాలుగా ఈ చలనచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సీతాదేవిని రక్షించడానికి రాముడు సాగించిన ప్రయాణమే ఈ మొదటి భాగం యొక్క ప్రధాన కథాంశం. నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డిఎన్ఈజి మరియు యశ్ 'మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్' సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. ఈ చిత్రంలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణాసురుడిగా యశ్, లక్ష్మణుడిగా రవి దూబే నటించారు. అలాగే హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్ కనిపించనున్నారు. ఈ సినిమా రెండవ భాగం 2028 దీపావళికి విడుదల కానుంది.



సేవ్ వైజాగ్..

టాలీవుడ్ హీరోయిన్ పోస్ట్ వైరల్

వైజాగ్ లేదా విశాఖపట్నం పేరు చెప్పగానే బీచ్, పచ్చని ప్రకృతి గుర్తొస్తుంది. సిటీ ఆఫ్ డెస్టినీ అని పిలుచుకునే ఈ నగరంలో ఆధునికత, పట్టణీకరణ పేరుతో కొండల్ని తవ్వుతుండటంపై తెలుగు హీరోయిన్ చాందిని చౌదరి ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. తన సొంతు ఊరు అయిన వైజాగ్‌లో ప్రకృతి విధ్వంసం జరుగుతోందని రాసుకొచ్చింది. 'నా సొంతూరు వైజాగ్ పరిస్థితి చూస్తుంటే నా గుండె తరుక్కుపోతోంది. అభివృద్ధి, పట్టణీకరణ పేరుతో ఎటు చూసినా కొండలు, పర్వతాలను నిర్దాక్షిణ్యంగా తవ్వేస్తున్నారు' అని ఇన్ స్టా పోస్టులో చాందిని చౌదరి రాసుకొచ్చింది. ఇప్పుడు ఈ పోస్ట్ కాస్త సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయిపోయింది. ఈమెకు పర్యావరణ ప్రేమికులు, వైజాగ్ ప్రజలు మద్ధతు తెలుపుతున్నారు. చాందిని చౌదరి విషయానికొస్తే.. విశాఖపట్నంకి చెందిన ఈమె షార్ట్ ఫిల్మ్‌తో కెరీర్ ప్రారంభించింది. 2015లో వచ్చిన 'కేటుగాడు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. తర్వాత 'కుందనపు బొమ్మ', 'శమంతకమణి', 'హౌరా బ్రిడ్జి', 'మను' తదితర మూవీస్ చేసింది. అయితే 'కలర్ ఫోటో'.. ఈమెకు చాలా గుర్తింపు తీసుకొచ్చింది. రీసెంట్ టైంలో గామి, డాకు మహారాజ్ తదితర చిత్రాల్లో కనిపించింది.



మెగాస్టార్ చిరంజీవి ఓటీటీ ఎంట్రీకి ముహూర్తం ఫిక్స్

టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దశాబ్దాలుగా తనదైన నటన, డ్యాన్స్, కామెడీ, యాక్షన్‌తో కోట్లాది మంది అభిమానులను అలరిస్తున్న ఆయన.. వెండితెరపై తిరుగులేని స్టార్‌డమ్‌ను సంపాదించుకున్నారు. అయితే ఇన్నేళ్ల సినీ ప్రయాణంలో చిరంజీవి ఓటీటీ ఎంట్రీ కోసం అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఆ నిరీక్షణకు తెరపడనుంది. మెగాస్టార్ త్వరలోనే ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ద్వారా డిజిటల్ ప్రేక్షకులను పలకరించబోతున్నారు. చిరంజీవి ఓటీటీ ఎంట్రీ కోసం నెట్‌ఫ్లిక్స్ ఓ ప్రత్యేకమైన కార్యక్రమాన్ని సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. 'మెగావర్స్' పేరుతో ఈ టాక్ షోను రూపొందిస్తున్నారు. సాధారణ టాక్ షోలకు భిన్నంగా మెగాస్టార్ స్టైల్, ఆయన మాటతీరు, సినీ అనుభవాలు, ఆసక్తికరమైన సంభాషణలతో ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ షోకు సంబంధించి పలు ఎపిసోడ్ల షూటింగ్ కూడా పూర్తయినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక ఈ కార్యక్రమంలో చిరంజీవి ఎలాంటి విషయాలను పంచుకోబోతున్నారు? ఆయనతో పాటు ఎవరెవరు అతిథులుగా పాల్గొనబోతున్నారు? సినీ పరిశ్రమకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు బయటకు వస్తాయా? అనే అంశాలపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా మెగాస్టార్‌ను ఒక టాక్ షో హోస్ట్‌గా చూడటం ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుందని చెప్పొచ్చు. వాస్తవానికి 'మెగావర్స్' తొలి ఎపిసోడ్‌ను దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని తొలుత భావించినట్లు వార్తలు వచ్చాయి. అయితే కొన్ని కారణాలతో ఈ కార్యక్రమం స్ట్రీమింగ్ వాయిదా పడినట్లు తెలుస్తోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. డిసెంబర్ రెండో వారాంతంలో 'మెగావర్స్' తొలి ఎపిసోడ్‌ను స్ట్రీమింగ్‌కు తీసుకురావాలని నిర్వాహకులు ప్లాన్ చేస్తున్నారట. అయితే ఈ స్ట్రీమింగ్ తేదీపై ఇప్పటివరకు నెట్‌ఫ్లిక్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో డిసెంబర్ రెండో వారంలోనే ఈ షో ప్రారంభమవుతుందా? లేక మరోసారి విడుదల తేదీలో మార్పులు ఉంటాయా? అనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటివరకు వెండితెరపై తనదైన ముద్ర వేసిన చిరంజీవి.. ఇప్పుడు డిజిటల్ వేదికపై ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నారనేది చూడాలి. ముఖ్యంగా ఆయన అభిమానులతో పాటు ఇతర సినీ ప్రేక్షకులు కూడా ఈ టాక్ షో కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే డిసెంబర్ రెండో వారాంతంలో మెగాస్టార్ ఓటీటీ ప్రయాణం ప్రారంభం కానుంది. దీనిపై నెట్‌ఫ్లిక్స్ అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.

ధనుష్ 'ఓం' తెలుగు ట్రైలర్ విడుదల.. నవంబర్ 20న థియేటర్లలోకి!

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, 'అమరన్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన దర్శకుడు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'ఓం'. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, టాలెంటెడ్ నటీమణులు సాయి పల్లవి, శ్రీలీల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన తెలుగు ట్రైలర్‌ను చిత్ర యూనిట్ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంతో ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. పవర్‌ఫుల్ యాక్షన్ సన్నివేశాలు, ఉత్కంఠభరితమైన కథాంశం ఈ సినిమా ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇక ఈ చిత్రానికి యువ సంగీత సంచలనం సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తుండటం విశేషం. భారీ తారాగణంతో అత్యున్నత నిర్మాణ విలువలతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం నవంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,